పురుషోత్తమకవి, నాదెళ్ల

కృష్ణానదీమాహాత్మ్యము :
నిర్వచనప్రబంధము

మచిలీపట్టణము, 1917

Record no. 279

Puruṣōttamakavi, Nādella

Kṛṣṇānadīmāhātmyamu : nirvacanaprabandhamu

Machilīpaṭṭaṇamu, 1917

Record no. 279

Bibliographic Record Target

పురుషోత్తమకవి, నాదెళ్ల.

కృష్ణానదీమాహాత్మ్యము : నిర్వచనప్రబంధము / ఇది నాదెళ్ల పురుషోత్తమకవి ప్రణీతము.- మఛిలీపట్టణము : ఆర్యానందముద్రాక్షరశాల, 1917.

73, (1), 4 p. ;20 cm.

Record no. 279

Puruṣōttamakavi, Nādeḷla.

Kr̥ṣṇānadīmāhātmyamu : nirvacanaprabandhamu / idi Nādeḷla Puruṣōttamakavi praṇītama.- Machilīpaṭṭaṇamu : Āryānandamudrākṣaraśāla, 1917.

73, (1), 4 p. ;20 cm.

Record no. 279

శ్రీ

మేధాదక్షిణామూర్తయేనమః.

కృష్ణానదీమాహాత్మ్యము.

నిర్వచనప్రబంధము.

ఇది,

నాదెళ్ల పురుషోత్తమకవి

ప్రణీతము.

చెల్లా లక్ష్మీనృసింహశాస్త్రిగారి

ఆర్యానందముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

మఛిలీపట్టణము.

1917

వెల రు 0 - 12 - 0

శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.

కృష్ణానదీమాహాత్మ్యము.

ప్రథమాశ్వాసము.

శా. శ్రీవిశ్వంబు జగత్ప్రవీణముఖులు సం, సేవింతురశ్రాంతమే
దేవుందమ్మ భరించుసార్థకమహా, దేవుండతండంచునా
దైవగ్రామణి సంయమీంద్రగురుఁడు మే, ధాదక్షిణామూర్తినం
బోవంగాదరి నిల్చునెల్లెడల సం, పూర్ణప్రమోదంబునన్. 1

మ. సకలోర్వీగతపుణ్యదేశవిలస, త్సాధువ్రజాహ్లాదమె
న్నికగాఁ గైకొని కూర్మిదైత్యకులము, న్నిర్మూలముంజేయుచే
యొకముఖ్యార్థముగాఘటించి భువిని, త్యోత్సాహియై రాజ్యము
న్సుకరప్రక్రియఁజేయు రామవిభుఁడి, చ్చున్మాకు సౌభాగ్యముల్. 2

ఉ. అల్లసరోజ సంభవుని, యంకమలంకృతవాగ్విధానరం
జిల్లుశ్రుతీమతల్లి బుధ, శేఖరమస్తక భూషణప్రభా
సల్లలితాంఘ్రిపల్లవవి, శారదశారదకీరవల్లకీ
పొల్లసదబ్జపుస్తకను, భూషితహస్తమమంగృపంగనున్. 3

చ. వరకుసుమంబులొల్లకయె, భక్తిసమర్చనమే ప్రశస్తమం
చరసెడిమోదుకంబులఁక, నట్టివెయుండ్రములిచ్చమెచ్చెడి
న్నిరతముఁదన్నుఁగొల్వఁగగ, ణించెడిమావరమానమెంచియా
సరసనిగర్వదేవుఁడువ, శంపడిరాయిడిఁబాపెడిన్వడిన్. 4

కం. వరమంత్ర దాతలౌస, ద్గురుసుబ్రహ్మణ్యముఖుల గుఱిహృదినిడుదు
న్సరసకవిత్వము నేర్పిన,గురునిన్గోపాలరాయ కోవిదునెంతున్. 5

తే. వామలూరుతనూభవు వ్యాసుఁగాళి, దాసుభవభూతిశంకర దండికవుల
నన్నయనుదిక్కననుసెట్టి నన్నతింతుఁ, బోతననుభీముభాస్కర ముఖులనల్లె. 6

చ. సరసులుసత్కవుల్బుధులు, శబ్దమణిప్రకరాబ్ధులెల్లన
న్మరిపెముతోడఁగాంతురని, మొక్కుదువారికిధర్మవేకదా
చెఱుపనగవొప్పఁబల్కుదుని సీయనికాకవినాత్మదోషమే
మెఱుఁగకయన్యదోషముల, నెన్నుచునుండెడుఁజిన్నవోవఁగన్ 7

కం. వినుఁడీమద్వంశక్రమ, మనుగ్రంథమొనర్పనైన నక్కముచ్చటయును సం
తనపఱచియెదఁ గృష్ణావా, హినిఁ గూర్చియు నెఱుఁగనైన దేవివరింతున్. 8

సీ. పరగుసీతారామ పురముకృష్ణాతీర, మునఁ బవిత్రంబయి మున్ను దాన
వైదికధర్మార్థ వేదితపస్వియై, నాదెళ్ల కులమణి నారసింహ
భట్టు ప్రవేశించెఁ బట్టినాగేశ్వరుఁ, డట్టిట్టు కాలంబు ననుపసుతుఁడు
వేంకటసిద్ధాంతి విశ్రుతదైవజ్ఞుఁ, డైవన్నెఁ గన్నఁద దాత్మజుండు

తే-గీ. సుబ్బయార్యుఁడు ధనికుఁడ న్నోకభవడపి, దాతయయ్యోనుమతినయి తాతశుద్ధి
కనియెఁ గొమరుని మాతండ్రిఁ, గామయార్య, వేత్తనొనరించితగినసంపత్తి సంగ. 9

మ. పరిపూర్ణప్రతిభావిశేషముఁ గనెం, బాండిత్యమందట్టులే
వెలిపింతేనియు లేక లౌక్యవిధుల, న్విఖ్యాతి నార్జించె నే
దొరలన్మంత్రుల లెక్కకైకొనె నెసం, తుష్టాంతరంగుండు తా
వరియించె న్విహితప్రకారమున భా, స్వత్సుబ్బలక్ష్మీసతిన్. 10

ఉ. పావనిరైనయాసుదతి, సద్భావమునన్నిజపాదపద్మసం
భావనమే ప్రధానమని, పట్టుగ నమ్మెచుఁ దోడునీడయై
సేవయొనర్చుచుండఁగ వి, శేషముగా వ్రతముల్జపంబులు
న్దేవసమర్చనంబులును, దీనజనాదరణంబుఁ జేయుచున్. 11

కం. తనయులఁ గనియెను గడపటి, కొనగూడిన సుతుఁడఁ బూరుషోత్తముఁడను పే
రను బిలిచితగిన వాఁడీ, వనలొసఁగి రిమనికిఁ గందు వానిమహిమనే. 12

మ. రచియింపంగని తీర్థరాంకితలస, ద్గ్రంథంబులెన్నేనిఁ బా
పచయుంటుం దొలఁగించికోఁ గలిగితిం, బ్రాజ్ఞాళిమేల్మేలన
న్సుచినై యింక భవంబులందని మహా, శోభన్విరాజిల్లఁ గా
రచియింతున్నిజజన్మతీరమహిమ, ప్రాశస్త్యమిష్టార్థతోన్. 13

శా. స్కాందాంతర్గతసత్కథావళిఁదగు, స్సహ్యాద్రిఖండంబునం
దెందెవ్వార్వలెఱుంగ నట్టిమహితా, హీనప్రభావంబుఁ దా
నందంగల్గినవాహినీమణికథా, యాథార్థ్యమేఁ గంటివా
కొందున్విన్న నెసర్వమానవులకుం, గోర్కెల్ఘటిల్లుంగదా. 14

చ. కలుషమడంచునట్టిదగుఁ, గట్టడిగా భయభక్తులొప్పన
ట్టులఁ బఠియించి కొన్ననిఁక, డుంకినబత్తిగలారలూరకే
కులుకుచుఁ జూచివైతమని, కొన్ననువింతకతల్గలట్టిదై
యలరెడినెల్లరుంగనఁగ, నానను భ్రాంతిరచింతునిద్దినేన్. 15

తే-గీ. అనుపమంబనిమహనీయు, లన్నసరణిఁ, గనియెద తీరమునఁ బుట్టఁ గలిగియుఁ గవి
నై యుఁదన్మహిమాతిశ యంబునెన్న, కున్న జన్మము వ్యర్థమా నన్నఁ దగదె? 16

కం. అనిమానసమునఁదలఁచుచుఁ, బనిపూనిపొనర్పనైతి భావ్యము కాదే
కనశృంగారముఁ గలదిం, దనశ్రవణానందమునఘ హారణమునుగదా. 17

తే-గీ. పాపభూయిష్ఠమగుభూమిఁ బావనముగఁ, జేయనుదయించినాపగా చిత్రచరిత
మిద్దహంకారపరులక దెల్లనుడిపి, గతులుఁ గలిగించు మెచ్చుజ గత్పతియిడె. 18

షష్ఠ్యంతములు.

కం. శ్రీకైలాసేశునకు, స్నాకాధిపముఖ్యదేవ సాధమునీంద్రా
శ్రయకావనతత్పరునకు, వైకుంఠాలంకృతకర వనజాతునకున్. 19

కం. కాలాహినైనతేయున, కైలబిలాంభోజరవికి హరినయనునకా
భీలపురాసురకానన, కీలికిశూలికిఁ గపాలి కిని సురమణికిన్, 20

కం. సారససంభవచోదిత, భూరథగతలోకవీర పుంగవునకు గా
రీరమణీసద్ధృదయాం, భోరుహమత్తాళికనిల భుగ్హారునకున్. 21

కం. సత్యాధిపాదిబుధప, స్తుత్యామలచరితునకు వి శుద్ధాంగునకు
న్భృత్యాఘతూలవహ్నికి, నిత్యానందునకుఁ గలుష నిర్మూలునకున్. 22

కం. కంకణకృతభుజగేశున, కంకగతేభాస్యునకు ళ ఝాంకారద్ సుమా
లంకృతలసితజటాజూ, టాంకునక భవునకు నిర్జి తానంగునకున్. 23

కం. భీమాసురవిజయునకగ, ధామునకున్భూరిశైల ధానుష్కునకు
న్స్త్రీమదనూనైశ్వర్యద, నామాంచితునకును దక్షి ణామూర్తికిన్ 24

తే-గీ. అర్పణంబుగ భక్తినొ నర్పఁ బూని, నట్టి కృష్ణామహాత్మ్యన నాదినుండి
యంతమగు వఱకేర్పడ నైనకథకు, వివరమెటేఁ గింతునో శివవిపులవిభవ. 25

శా. రమ్యానేకమహీరుహాంచితమహా, రణ్యంబులందొప్పెడి
న్సౌమ్యంబై యలరారునై మిళమట, న్సంతుష్టులౌ సన్మును
ల్సామ్యంబెందును లేనియాగమొకట, న్సాగించి రాడాడకా
ధూమ్యావిష్కరణంబులే గెబుధసం, దోహంబు రాఁ బిల్వనాన్. 26

శా. ఆవ్యాసార్యుననుంగు ఛాత్రుఁడు హృతా, హంకారభాస్వన్మహా
దివ్యజ్ఞానవిశేషపూరితలస, ద్దేహప్రభాన్వారుఁడై
స్తవ్యస్వీయవిధేయతాభరణసం, ధానప్రభావం బెసం
భావ్యంజేయఁగనొప్పు సూతుఁడటకు, న్వచ్చెన్ముదం బెచ్చఁగన్. 27

ఉ. వచ్చినసూతుఁ గాంచిముని, వర్యులుసంస్తుతిచేసినిచ్చలు
న్మెచ్చుచుమచ్చికన్నిలిపి, మేలగుముచ్చటలెల్లవించునా
యొచ్చననాపగావళిన, హీనఫలప్రతిపాదిఁ జెప్పవే
యిచ్చననంగనాతఁడనె, నిట్టులశౌనకముఖ్యులూకొనన్. 28

శా. ఆదిన్షణ్ముఖుఁడాస్థఁగోరివినెనీ, హేరాద్రిజాజ్ఞార్యుఁడా
మోదంబందుచు నెల్లఁ దేటపఱప, న్ముఖ్యంబదంచాతఁడా
మీఁదన్నారదమౌనికిందెలిపెఁబ్ర, హ్మేచ్ఛానుసారంబుగా
నాదేవర్షి మునీంద్ర సంతతికిఁదా, సద్వంతబోధించెమున్. 29

కం. ఆవివరం బెఱిఁగించెద, మీవేడుకతీరననుచు మేధానిధియౌ
పావనుఁడురౌమహర్షణి, భావంబునవ్యాసుఁదలఁచి పనివడిపలికెన్. 30

కథాప్రారంభము.

కం. శ్రీరమ్యగుణాభరణా, కారుణ్యాబ్ధిశరకృత కమలారమణా
దారుణపురహరణాగా, రీరమణీరమణయువధ రింపఁగదయ్యా. 31

సీ. శ్రీకరంబై జగజ్జేగీయమానమై, పరగెడివైకుంఠ పురవరంబు
స్వచ్ఛాంబుపూర్ణకాసారకల్హారసు, గంధమిశ్రితమరు ద్బంధురంబు
వరమణిస్థగితగో పురపంక్తిధికృత, భానుకోటిప్రభా భాసురంబు
సర్వప్రదేశసం స్థాపితేందూపల, ధావళ్యకల్పితో త్సాహదంబు
తే-గీ. అసమజాంబవవరణను ద్యాంచితంబు, రమ్యకైలాససమసౌధ రాజితంబు
జయవిజయపాలితద్వార సలలితంబు, మధ్యమాంచితకల్యాణ మండపంబు. 32

ఉ. ఆపురమేలుచుండుహరి, శశాంకదివాకరలోచనుండుస
త్తాపసమౌళిపాలిపరి, తాపహరుండువియన్నదీలస
చ్ఛ్రీపదపంకజుండుబుధ, శేఖరపోషణతత్పరుండుదై
త్యాపహరుండునీరదస, మాంగవిరాజితకౌస్తుభుండుతాన్. 33

మ. ఒకనాఁడాసుమశయ్యఁబోలుమృదుశే, షోత్తుంగపర్యంకమం
దకలంక ప్రతిభావిశేషయుతనీ, శాబ్జాక్షిపద్మాసతీ
సుకరాంచన్నిజపాద పంకరుహుఁడై, సోత్సాహగీర్వాణనా
యకముఖ్యాఖిలదిక్పతిప్రణతుఁడై, సానందుఁడై యుండఁగాన్. 34

సీ. నిజచతుర్ముఖముల నిగమనాగంబులు, వేర్వేఱనొకమాఱు వెడలుచుండ
తీరైనతనదుశ రీరలావణ్యంబు, మేరువుధీధితి గేరుచుండ
అంకపీఠంబున నధివసించినవాణి, దీటుగావీణఁదా మీటుచుండ
సకలజగత్సృష్టి చతురిమకనువగు, పటుబుద్ధి సంపద పరగుచుండ

తే-గీ. నలరుపగమేష్ఠిసత్యలో కాధిపుండు, జనకసందర్శనోత్సాహ సత్వరగతి
హంసవాహనుఁడై వచ్చి యాడడిగ్గి, నగుమొగంబులఁదగుచల్ల నగరుసొచ్చి. 35

శా. కాంచెన్నీరదతుల్యదేహవిలస, త్కౌశేయపీతాంబరుం
జంచద్భూషణరమ్యహస్తధృతభా, స్వచ్ఛంఖచక్రాయుధుం
బ్రాంచద్బాహుగతాంగదాచ్ఛమణిశో, భాయుక్తధీయుక్తునిం
గించిజ్ఞాసురవీరవారవిజయుం, గృష్ణున్మహావిష్ణువున్. 36

ఉ. సాగిలిమ్రొక్కిలేవఁగని, సంతసమందివిభుండుపుత్త్రకు
న్బాగుగగారవించినిజ, భావమెఱుంగఁగఁ జేయనైనయా
లాగుననాననీఁబలికె, లావరియాతఁడుకన్నకష్టము
ల్వేగనెఱుంగఁజేసియవి, వీడునుపాయమువేడువేడుకన్. 37

ఉ. ఓమహితప్రభావవిను, మోపిజగంబులసృష్టిచేయునా
నీమముఁ బోలియొప్పయుగ, నీతవిధానములట్లుకానబ
ల్తామసముద్భవిల్లునల, దారుణమౌకలియందిలజ్జన
స్తోమము పాపకర్మముల, దుర్గతులెన్నకొనర్తురేమనన్. 38

శా. అపాపార్థ ఫలంబులందనరకం, బందందజాహాయటం
చాపాపాత్ములు చేరిపూర్వకృతదు, ర్వ్యాపారముల్చింతతో
నేపాద్దున్స్మరియించి సిగ్గుపడుచా, యేహ్యప్రమేయంబులం
జేపట్టం గనమంద్రుపుట్టువుఁగనం, జేయం దలంత్రక్కటా. 39

చం. నరులనవజ్ఞ లౌటజన, నంబునుబొందనె మాయముగ్గికా
వరమునఁ గొంతమోహమున, వాంఛమతింతయుఁ గాఁగఁబ్రాప్తమౌ
నరకపుబాధ లెన్నకది, నంబులరాత్రులఁ జేయనైనయా
దురితము నందుచుందురది, తోడనెయాడనె వీడఁజూడమిన్. 40

ఉ. అందఱతో గతింబడెద, రట్టులనైనను సృష్టిచోద్యమే
మందెసఁ గుందపస్వులయి, యయ్యసుము ల్నశియింపఁ జేసికోఁ
గందురు కోట్లకొక్కరనఁ, గానది యెంతటి తారకంబగు
న్వందలువేలుఁగూడి సుల, భంబుగఁ బావనులౌటమేలగున్, 41

ఉ. అట్టివిధాన మెయ్యదియొ, యద్దొసగూర్చ నుపాయమెద్దొకో
పుట్టువుఁగన్న యెల్లరును, బుణ్యములే పొనరించి స్వర్గము
న్మెట్టఁగలట్టిసాధనమె, మేలగునట్టిదెయంచుఁ జూపఱు
ల్గట్టితలంపు నన్బలుకఁ, గాఁదగునట్టిదొకండునూపవే 42

మ. అనిపద్మోద్భవుఁ డన్నపల్కు విని నే, సానందుఁడై యజ్ఞనా
గ్దనుఁ డొక్కింత తలంచి భూతదయచే, తంగార్య నిర్వాహసా
ధనసామగ్రిఁ దాన్ని యేర్పఱుటక, ర్తవ్యం బటంచెంచి పా
వనకృష్ణానది నాత్మరూపమునఁగ, స్పష్టంగ సృష్టించెముఁ. 43

సీ. సకలదిగ్వ్యాపక స్వశరీర కాంతిధి, క్కృతకోటిభానుధీ ధితియగుచును
నీలోత్పలాయత నేత్రభాస్వన్ముఖ, సౌమ్యతిరస్కృత, శశియగుచును
శంఖచక్రగదాసి చారుచతుర్బాహు, మహితకంకణదీప్త మణియగుచును
సర్వాంగభూషణ స్థగితనానారత్న, లలితనూత్నోడుమం డలయగుచును
తే. పీతకౌశేయవాససో పేతయగుచు, రమ్యలావణ్యవిస్తీర్ణ రాశియగుచు
శ్యామలాంగియొకర్తుక సామిమ్రోలఁ, బరగెసగవిరించిని వ్వోఱఁబోరయఁగ.

కం. నారాయణ రూపంబగు, నీరంబనియొదరు గాదె నేర్చినవారా
తీరునఁ దీరిచికూరుచు, నారీరత్నమును జూపి నళినోద్భవుతోఁ. 45

మ. ఘనదివ్యాం ఘ్రిపయోరుహంబునలస, ద్గంగా మహాదేవినో
క్కని మేషంబునఁ జేయఁ బ్రోడయనియెం, గంటే సురజ్యేష్ఠయీ
వనజాతేక్షణ నస్మదాకృతియుత, స్పసీమ్కృతా ఘున్నదీ
జననింగా మదినెంచుమోయిభువన, స్థాతవ్యయై భవ్యయా. 46

శా. ఏరెన్నంగడు వర్ణనీయముసుమీ, యోఁదొల్లి కావింపనా
తీరైశంఖముఁ జక్రముంగరముల, స్దీపించు నోయ్యారియీ
నీరజేక్షణ లోకపావనియగు, న్నిరాకృతిం దాల్చియిం
కీరాజీవసమాస్య కృష్ణయనుపే, రేతాల్చి రంజిల్లెడిఁ. 47

చ. ముదమున నేనయట్లగుట, ముఖ్యమగుంగద యిద్దియింక నా
పదలను బాసి యెల్లెడలు, భంబులనందుచు లోకులొప్పఁగా
సదమల వారిపూరితవి, శాలమహానదియై ధరాస్థలి
న్విదితముగాఁ బ్రకాశిలఁగ, వెల్లువయైప్రవహించుబారుగాఁ. 48

చ. స్థిరముగ దివ్యభూమిధర, శృంగముల స్జనియించి వేనవే
ల్తరబడి క్రోశసంఖ్యగల, తావులఁ బాఱుచు దేశదేశము
ల్చొరఁబడి యూడనాడజను, లుంబసులందరు పంక్తులున్నభో
త్కరపదవుల్కనంగలుగు, కట్టడినిల్పుచునొప్పులెమ్మిఁకఁ. 49

మ. మఱియున్ఘోరజనంబులేరుతనదౌ, మాహాత్మ్యముం గాంచిరో
త్తటినేఁగానఁగవచ్చి మున్కలిడినం, దానాప్రజాఘౌఘము

ల్తవ్వరనాశం బొనరించి నిష్కలుషుల, న్ధన్యాత్ములం జేయనై
పరగుందీగము క్రోశపంచకమగు, న్భవ్యంబమాలిన్యముఁ. 50

కం. అలతటినిజలకమంటున, నిలమెంతప్రదేశమందు నియతిమెలఁగునో
యలయిలమలిన హరంబగుఁ, గలజంతుప్రతతి విగత కలుషతకనఁగఁ 51

ఆ. ఇట్టిదట్టిదనుచు నెన్నంగరానట్టి, మహిమగలదియిద్ది మహినొదవినఁ
బాపమందనైన లోపంబుఁగందురే, లోకులెట్టిరేపరాకుపడిన. 52

ఉ. నీయనుమానమిప్డుడుగు నీరజసంభవనీదుసృష్టి నేఁ
డేయఘు మెప్పుడుండినన, హీనఫలాఢ్యనదీజలంబులం
జేయఁగస్నానమద్దుడిగి, చెన్నువహింపఁగఁబావనుండగుం
గాయమువీడనైననర, కంబునఁజేరఁడుబాధలొందఁగఁ. 53

కం. అనితాతపలుకుపలుకు, న్వినితాతముదంబునంది వినుతించియుఁగా
వనితం దోఁగొనిపనివిని, తనమనమునఁదలఁచెఁగనఁగఁ దక్షుకహరుఁ. 54

సీ. శ్రీమహితోన్నత శృంగభాస్వన్మాత్న, రత్ననిర్మితసౌధ రాజమయ్యు
రమ్యవిహంగమా శ్రయయోగ్యఫలపుష్ప, పల్లవాంచత్తరు ప్రతతియయ్యు
సకలావనిజజంతు సంతృప్తికరవిని, ర్మలజలయుతఝరీ మహితమయ్యు
పార్శ్వవిరాజిత భర్మభిత్తిప్రభా, కలితసత్సోపాన గమ్యమయ్యుఁ
తే-గీ. బరగునసమంబు కైలాసగిరివరంబు మానితంబగునందలి మండపంబు
భాసురముదాననలరు సింహాసనంబు, హోనుబోనబ్జసూతికిఁ గానుపింప. 55

ఉ. చేరిపయోజసూతికనె, శీతమహీధరపుత్రికామనో
హారునిరత్నభూషితశి, గోంచితతక్షకముఖ్యనాగరా
డ్ఘారుని లోకకంటకమ, హాసురసంగర రంగవీరునిం
జారుజటాకిరీటవిల, సన్మణిసన్నిభచంద్రశేఖరునిఁ. 56

కం. కనిసాగిలిగారవముం, గనియొక్కెడఁగూరుచుండి కౌతూహలియై
మనవియొనర్చెనుదావెడ, లినపనియందులకుమునుగ, లిగినఫలితముఁ. [దయుఁ

తే-గీ. అట్లెయతఁడునుదయసేయ నడుగునట్లు, లజుఁడు కాన్పింపఁ గరుణారసార్ద్రహృ
డయుయుభవుఁడనెనీభూత దయకుమెచ్చి, నాఁడఁదనిసెదునాపల్కు జాడవిన్న.

మ. అనుచుంబద్మజుఁగాంచిత్రియిట్టులనెన, య్యార్యేశుఁడీవిట్టివై
ననదులెన్నెక్కులొనర్ప మల్లవితగు, న్నాసాప్రదేశమ్ముల
న్జనియింపంగల భూధరంబు మొదలై సంద్రంబునన్సంగమం
బునుదామందెడునంత వట్టనువుగాఁ బూర్ణప్రవాహంబులై. 59

ఉ. అట్టినదీనదప్రతతి యందనలనంచిత దివ్యదేశము
లెట్టులుగా గణించియట భాస్వదకంపితలింగ రూపినై
పుట్టువుఁగందునాకతనఁ బుణ్యఫలప్రద తీర్థమద్దగుం
గట్టడిగల్గి భూప్రజలు కల్మషదూరత కాశ్రయింతురీసూ. 60

కం. ఈ వెన్నియేళ్లొ వర్చిన, నావాహిను లెంతదీర్ఘ మరుగంగనినం
దావులుతగునవి కనుఁగొని, యేవెలసెద నాడనాడ నెన్నిక పడఁగన్, 61

ఉ. ఒక్కొకదాన నేనొదవ నున్న సువర్ణ జలప్రవాహమ
న్నెక్కొనెకాంచు నెంచరది నేటగు నేటికి దీటుగాఁగనం
దెక్కువ మక్కువన్మనిఁగి యెంతగనే మొనరించి మించినం
దక్కుదు పాపమింతయును దక్కుదు పుణ్యము చిన్నమంతయేన్. 62

కం. స్నానానందుఁడనౌనే, నేనదితటమందు వెలయ నేర్పాటగునో
యానదిపావని యనఁబడి, మానవదోషాపహరణ మహితయగు ధరన్. 63

ఉ. అందును ముఖ్యమై సెసఁగు నట్టిప్రదేశము దానమెట్టినా
యందలి భక్తిలక్ష్యముల నాపగమజ్జన మాడితోడనే
చెందినపావనత్వమునఁ జేయుసపర్యలు లబ్ధవాంఛితా
నందులు కారె దోసములు నాశములై పటు పుణ్యమేర్పడన్. 64

చ. ఘనహరిమార్గదర్శకుఁడు గానొనగూడిన కార్యమిద్ది నీ
కనుసృజియించు నేర్పొనరు గొప్పదియౌచు మహత్త్వమన్ననో
వినిలికదాయ దెట్లగునొ వేగనదుల్పొనరించుచున్నగ
జ్జనకలుషాపహారివయి సంతసమందుము చింతతీరెడున్. 65

మ. ఇఁకనిద్దైనను ధాత్రినేర్పడఁగనే యేనిప్పుడన్నట్టులే
యకలంకస్థలముల్కనుం గొనుచునే నాడాడ లింగాకృతిం
బ్రకటప్రాభవముప్పతిల్ల నలర న్భావించితిన్దానినా
సుకరంబిట్టిదటంచు శేషువయినం జొక్కంగదా చెప్పఁగన్. 66

కం. హరితానట్లయినదియై పరిపూతంబగుచునుండఁ బైపైచ్చనే
నిరవుకొనఁగ నితిదయలం దరమే వర్ణింపదీని తరబడి స్రష్ట. 67

ఉ. అందునుదొల్లి యేర్పడిన యట్టిదిదౌ హరిఁబోలుచిన్నెలం
జిందము చక్రముందవరు చేతులనొప్పఁ బ్రశంసకెక్కఁగా
దందనఁటు బ్బైఁబోనదుల తల్లియిదౌచును గాదెయట్లునా
ముందుసృజించు నన్నిటికి మూలము తానగు పేర్మికల్మనే. 68

చ. హరిసమయిద్ది గానజను లాస్థనుమజ్జనమాడనీనది
న్దురితములెల్లఁ బాసిబహు దుఃఖవినాశనమై ప్రమోదమౌ
వరములనందఁగల్గెదరు వారిజనాభుని సేవచేయఁగా
దొరకుఫలంబుచిక్కఁగనె తుప్పటిలంగ నరొక్కొమక్కువన్. 69

చ. ఇదియగు శక్తిరూపధర యేనరులిందును భక్తిలక్ష్యము
ల్కుదురముననుంగఁగాంచెదరొ కట్టడి గానల వారికెల్లెడం
గుదురుఁబరాంబసత్కరుణ గొప్పమదంబల దేవి నెప్పుడుం
బదిలముగా భజించినను బట్టెడు భాగ్యము భోగ్యమాటచేన్. 70

శా. ఏనీ తీరగతప్రదేశములలో నేర్పాటుఁగందుంగదా
తానే మర్త్యుఁడుచేసి స్నానమటు సద్భక్తిన్ననుంగొల్వఁగా
నూనంగాంచునొ వానికిచ్చెదనుని త్యోత్సాహమేప్రీతిస
న్మానంబందుచునుండు స్వర్గమునజ న్మంబందఁడేనాఁటికిన్. 71

చ. హరిహరశక్తులొక్కెడనె హర్షముతోఁదగి మర్త్యకోటికిం
గరమనురక్తులై దురిత ఖండనముంబొనరించిపూతులై
పరగుచునిష్టసిద్ధిఁగను భవ్యులువారగునట్లుచేయనౌ
వరములొసంగుచుండ్రనఁగ వాకొనశక్యమెతన్మహత్త్రిఁకన్. 72

మ. ఇటులం బ్రత్యహమొప్పఁ జొప్పఁగనఁగా నేపర్వమందైననే
కుటిలాత్ముండయిన న్సభక్తిమునుఁగ న్ఘోరంతవస్నైన్సఁదా
నటకేతెంచినఁజాలు నిర్మలుఁడునిత్యాహ్లాదుఁడై యేగడిం
బటుభక్తిన్సుజనుండటొప్పనగుఁదా బ్రహ్మణ్యుఁడింకేమనన్. 73

శా. ఏవాఁడైనను బర్వకాలములఁదానే క్షేత్రమందైనస
ద్భావంబొప్పవసించి స్నానమును నా ధ్యానంబుఁగావించి భూ
దేవోత్తంసులఁబూజసేసి తగుప్రీతిన్దానసంతృప్తులం
గావింపన్సురపూజ్యుఁడౌ పదవియే కాంచున్విరించీసదా 74

మ. జలరాశిన్నదిసేరఁగాదరియనౌ స్థానంబుమేలల్లగ
ట్టుల నేనే జలజాక్షుఁడే వెలయుపట్టుం గాంచుటేర్పడ్డనా
స్థలమందేరల పర్వకాలములలో స్నానంబు దానంబు పూ
జలు సేయంగల భాగ్యమందనయిన న్సాయుజ్యమేకండ్రుసూ 75

కం. ఇంతటిమహిమాతిశయం, బంతయునంతటనుదగునె యారయనీచే
నింతటసృజియింపంబడి, యంతటఁదగునదులునరుల కకలుషతనిడున్. 76

చ. ఇదెయగునీవుకోరినది యెల్లెడనీవెయమర్పనొఁగదా
నదులను దత్తటంబులను నస్థలముల్వరికించియేవర
ప్రదుఁడనుగాఁజెలంగనల పట్టులమెట్టినధన్యులౌదురా
నదులనెటన్మునింగినవి నాశములౌనరపాళిపాపముల్. 77

మ. ముదముంబొందుచు నీవిఁకంజనుమజా ముఖ్యంబిదీవాహిని
స్వదలంజూడను మిష్టైయాతటియదే వచ్చున్భవల్లోకమం
దెదుకన్నిల్పికొనంగఁ దాదృశములే యేర్పాటుచేయంగనే
ముదలిడ్డంబనినిర్వహించికొననౌ మోదంబుసంధిల్లనౌ. 78

మ. మునునిన్నుంబరి పూతుఁజేయుటకునై మోదంబునన్నేనొసం
గినకుంభోదకముంచికొంటివదియు స్థైవాహినీరాజమై
ఘనతన్నివ్వటిలంగనయ్యెడుసుమీగంగామహాదేవినా
జనలోకంబునకేగుఁ గాలగతుల న్సన్మానియత్నంబులన్. 79

శా. నానారూపములందిగంగవసుధ న్వ్యాపించుటంజేసిస
న్మానాధిక్యము కృష్ణయేపడయునే మంబొప్పఁదానొక్కఁడై
కానంగాఁబడఁగల్గుటం దొలితనుం గల్పించుశ్రీనాథునం
దానన్నోభిలఁగల్గుటన్విహితమౌ ధర్మంబెకాదాయదే? 80

ఉ. తల్లియుబిడ్డలివ్వెసఁగి తక్కిననీవుసృజింపనైనయ
య్యెల్ల నదీనదంబులకు నేలికలౌచుధరాస్థలంబురం
జిల్లఁగఁజేయుచుండునెడ, జింతరవంతయులేకలోకులం
దెల్లరుపూతులయ్యెదర హీనసుఖమ్ముపరమ్మునంగనన్. 81

చ. వలసినమోదమంతయును వావిరిగానపుడందెదీవుకా
వలసియదేఘటిల్లెడిది వంబుననీకడఁగృష్ణనుంచిత
ల్లలితవిలాసవైఖరులు లక్ష్యముతోఁగనుఁగొంచుఁజేయుమా
వెలసెడివాహినుల్పృథివి వెన్కనివేగినముందవేర్పడున్. 82

చ. అనిశివుఁడానతీవినుచు నంబుజసూతిప్రమోదమందుచు
న్వినుతులుసేసివీడుకొని నెచ్చెలిఁగూడి విమానమెక్కివే
చనెఁదనసృష్టియందలిప్ర జల్మహిమాధ్యులుగాఁగలట్టుచే
యనయినవాహినీజనని నాస్థనుదోఁగొనియప్పుడింటికిన్. 83

మ. ఫలియించెన్నిజకార్యమన్నయెగుపా ప్పన్భారతీకాంతతోఁ
జెలఁగు న్లోకములింకమున్నసుచుఁదా సృష్టింపఁగానెంచుత

ల్లలనాభాపగలందరంజిలఁగనౌ లావణ్యములుక్కరిమిం
తెలియంజేయుచుఁనుత్సహించుచుఁగనె న్దిష్టంబుడిగ్గెన్వడిన్. 84

మ. నిజవాసమ్మునఁజేరి కంజజుఁడుబల్కిన్ద్రంబనింబూనిభూ
ప్రజలం బాపవిదూరులౌమనికిఁజే ర్పన్బ్రహ్మపుత్రీముఖా
త్మజలన్శ్రీరమణీశదత్తనదిసామ్యాం, బౌచునొప్పారఁగా
సృజియించెన్మహిమాబ్ధిఁ రామవదన శ్రీనిర్జితాంభోజలన్. 85

ఉ. అన్నళినాక్షురూపమున నందినమేలిమితక్కనింకనే
యెన్నికఁగన్నదీటగునె యిన్నళినోద్భవనిర్మితంబులై
వన్నియనొప్పు సుందరులు వైఖరికాయెదురంగలట్టిదం
చెన్నుదురెల్ల చూపఱురహింగనుచుందురు తద్విలాసముల్. 86

చ. తలఁచినయట్టులంతయును దక్షిణమేసృజియించుధాతకుం
దులపరికింపనేడగున థోత్కుజుఁడేయలనూపమందుచు
న్వెలయుటఁదాదృశప్రతిభ. వెట్టఁగమానెనిటీముదాళికుం
తలతలఁదన్నునన్నులను దాఁగలిగింపఁడెయెన్నఁ నంద్రటన్. 87

ఉ. అందఱుసన్నుతించుగతి నాచతురాస్యుఁడు పెక్కువాహినీ
సుందరులన్సృజించిపుర సూదనునెమ్మదినిల్పియమ్మహా
నందుఁడుతత్తటంబులను నస్థలపాళివసించినంగదా
పొందికచిక్కనెట్లగునో పూతములివ్వుఁగాతమంచెదన్. 88

చ. తలఁచుచునొక్కఁడొక్కడుఁగ ధాత్రికినాతటినీలలామల
న్జలజభవుండువంపనవి క్ష్మాధరశృంగములందుఁదీరిముం
గలసెల యేఱులై పొరలి కాలువలీలనెసంగియంతట
న్సలలితనిర్మలోదకవి శాలతటాంచితలై లనర్చుచున్. 89

శా. నానాదేశముల న్వనాంతరముల న్నవ్యప్రవాహప్రభా
నూనార్భాటమహాధ్వనిప్రచురకృ న్మాన్యప్రవేశంబుబ్ర
హ్మానందంబు ఘటిల్లుభూతచయ ముల్ హైన్యంబునుగ్గాడఁగా
నౌనంచెంచనొనర్చి రంజిలుచుఁబో, నయ్యోన్నదుల్దీర్ఘముల్. 90

చ. బహుళతరయోజనంబులుజ వంబురవంబులునంబువుత్తగన్
బ్రహతమహీరుహాళియును భంజితఘూర్ణితభూధరాళియై
యహిజగమంటునిమ్నమున టంబరమంటుతరంగపంక్తిమ
స్సహములుగానెసంగఁజని తోయధిసైక్యములయ్యెవేడుకన్. 91

శా. అందుంగొన్నిటిపై మహేశ్వరుఁడుతా నార్యామహాదేవితో
డం దేజోమయ లింగమూర్తియయిపుట్టన్వానియేర్పాటుల
న్బ్రొందిష్ఠంబున తీర్థపుణ్యదమునా భీలాఘవిధ్వంసమౌ
చందానన్వెలసెందదీయమహిమ స్ఫారంబెఱుంగంబడెన్. 92

చ. సకలమహీజనంబులును జంతువితానము భూరుహాళియుం
బ్రకటితతన్మహత్త్వమున భవ్యములౌచును బుష్టినందుచు
న్సకరఫలప్రదంబులయి శోభిలుచున్మనుచుండియుండఁగా
నకలుషతంగనంగలిగె నన్నియుఁగొన్నిదినంబు లంతటన్. 93

మ. మరలెన్సత్యము పాపమేపుఁగనుట న్మర్త్యాళికంతంతకా
దరికేనేగనెశ్రద్ధ లేమియొదవె న్దైన్యంబుహైన్యంబులె
చ్చరికంగాంచెను క్షామపీడబలిసె న్సస్యంబునశ్యంబుగా
వఱపుల్మెండగుచుండె వాహినులఁద్రావన్నీరులేదేమనన్. 94

చ. బలియను చక్రవర్తియల పట్టునఁబుట్టినకల్పకంబునా
వెలసిధరిత్రిదాతయయి విశ్రుతకీర్తివహించిమానవా
వళికిసమస్తసౌఖ్యములు వావిరిగాఁబొనరింపవానిని
స్తులసుకృతంబగణ్యమయి తోఁపసురేంద్రుఁడుజంకిశ్రీపతిన్. 95

మ. కనుఁగోనేగినుతించి స్వాధికతయిం కన్దక్కఁదంచాబలీం
ద్రునిపుణ్యాతిశయంబునెంచి,తనయం దుంబ్రీతిసెక్కొల్పఁగో
రినమాయానటుఁడప్డు డొక్కవటుఁడై శ్రీద్రిమ్మరింజేరెవా
మనచారిత్రమెఱుంగరే యడిగెనీ మంబొప్పమూడడ్గులన్. 96

ఉ. అందొకయడ్గునూనెఁగద యాదివమందడికాంచివేధయా
నంధమునందిపాద్యమిడి నన్ఘనమంచుఁ దలంచిరోయఁగా
నెందుమఱేదిచిక్కకమ హేశ్వరదత్తఘనాంబుకుంభమే
యండిననద్దికైకొనిత దంఘ్రిఁదదంచితనీరముంపనే 97

కం. ఆయంబుప్రాశస్త్యమొ, యీయంఘ్రిమహత్త్వమొక్కొ యిదమిద్ధమనన్
జ్ఞేయంబుకానితెఱఁగై, యేయంబుజసూతిముఖ్యు లెదవెఱుఁగందన్. 98

సీ. పొంగినింగింగ్రమ్మ భంగంబులనుసౌధ, శృంగంబులన్నియు ముంగఁజేసె
భోరుకొల్పుచు ఱేఁగు నీరంబుతీరెన్న, దారిమీఱునదెల్లఁబాఱఁద్రోసె
చొక్కమ్ముచెడిదిక్కు లొక్కుమ్మడిని బెక్కు, వ్రక్కలయ్యెడిమ్రోత లెక్కిడాసె
వింతచూచుచునెవిభ్రాంతినొందెడియెంతొ,హాంతకాంద్రకుఁబుక్కిలింతదూసె

తే-గీ. ఇద్దియేమిగవిలయమీ ప్రొద్దియానొ,మహాద్భుతమీతినదిదియావి పద్దతిఁబడి
నిద్దమునుబాసితిమటంచుఁ బెద్దవేల్పు, తద్దయుంబత్తిమఁగ్రుంటిబుద్ధి నిల్పి. 99

శా. రావేరతుకరాజరాజితజటా రమ్యాకృతీపార్వతీ
దేవీశోభితవామభాగగరముం దీవ్రంబుగాఁబాపునాఁ
డీవేదిక్కయినట్టులిప్పుడగునీ యిద్దయ్యఁబెద్దయ్యయో
తోత్రంబోత్రపదలంతో రాఁగదవెపాథోరాశిగంభీరవే. 100

మ. అనిబ్రహ్మాదులు సన్నుతింపనభవుం డచ్చోటికేతెంచియా
ఘనవిష్ణ్వంఘ్రిగతాత్మ దత్తజలము న్గంగాంబఁగానెంచివ
య్యనఁజేరంగఁగుదింపఁజూపఱుకఁజో ద్యంబుప్పతిల్లంగన
య్యెను గాంతాకృతిదానిఁదాల్చెనుశివుం డెచ్చై చనజూటంబునన్. 101

కం. మునుశివుఁడనినట్టులనే, వనితారూపంబునందె వరఘటజలమిం
కనునదియగుఁదగుఁజష్ఠం, చనికొనియుప్పొంగెనప్పు డబ్జజుఁడంతన్. 102

ఉ. గౌతమమౌనియొక్కపుడు కల్గినపాపముఁబాపిగోదయౌ
పేతగిరీశసన్నిధిల భింపఁగసత్తపమాచరించియా
నేతప్రసన్నుఁడై యొసఁగ నేలకుఁదెచ్చెనుగంగయద్దియే
గౌతమిగోదయంచనఁగఁ గ్రాలుచులీలనెసంగుఁజాలుగాన్. 103

ఉ. తీఱినతాతలంబరమ దివ్యసుఖంబులనందఁజేయఁబైఁ
బాఱనొనర్తుఁగంగనని భర్మమహీధరశార్ఙ్గకైతపం
బోరిమిఁజేపిసిద్ధిఁగనిష్ఠయుండుభగీరథుఁడప్డుతేఁగభా
గీరథిపేరభూమిపయి కింజనుదెంచి ప్రశస్తయైతగన్. 104

కం. అపుడపుడగస్త్యముఖులగు, తపసులయత్నములశివుఁడు దయనొసఁగంగా
విపులఁగననయ్యెగంగయొ, యుపకృతిలోకమునకొదవు నొప్పిదమొనరన్. 105

చ. ఇటులబహుప్రకారముల నేర్పడుగంగయుఁదొంటియాపగా
పటలముమర్త్యసంఘకృత పాపవిఘాతమొనర్చుచుండఁగాఁ
గుటిలతిపాయనై జరిగెఁ గొన్నియుగంబులునాఁడునాఁటికా
పటిమముతగ్గునట్టుకను పట్టినపట్టుననెట్టకేలకున్. 106

మ. తలఁచెందామరచూలి నెమ్మనములోఁ దానల్ల కృష్ణానదీ
తిలకంబున్భువికంపనందులకునై దేవేచ్ఛయోజింపఁగా
ఫలనద్దేసమకూరునట్టుతెలియ న్భాపాసతీనాధుఁడం
దులకై వేచె ధరిత్రివాసితోలఁగ న్దోసంపుమోసంబునన్. 107

శా. ఎన్నే నామములందిగంగయిలపై నేర్పాటుతోఁ గాంచిన
న్మన్నే ధాతసృజించు వాహినులుప్రాముఖ్యంబుఁ దావందినం
బున్నం బేంతయొసంగనున్న దరికే పోరైరిమర్త్యాళిపా
పోన్నత్యంబున భక్తిరక్తివిడఁగా నశ్రద్ధ మీఱుంగదా. 108

చ. నదులవియన్ని కల్మషవినాశమొనర్చెడిఁదమ్ముఁ జేరిస
మ్మదమున స్నానదానములు మక్కువనాడనె చేయువారికిం
గదలకయుంటనిల్చితన గౌరవమున్మది నెంచునంతనే
నదియొకవింపుఁబున్నె మది నాయపువాహినియందు రేజనుల్. 109

ఉ. పాపముచేసినారుచని పావనులౌటకుమున్న వారిదౌ
పాపముతమ్ముఁ జుట్టుకొని పాఱుజలంబిఁక ముందురాఁగనా
లోపముతీర్చికోఁగలవి లోకులకెల్ల రమ్యండునట్టిసం
తాపముఁదీర్చు నేయనిరి తక్కువచక్కటు లెక్కసక్కముల్. 110

ఉ. ఏనదితానుబూతయయి యెంతటిపాపములైన నగ్నిచం
దానన శింపఁజేసెడినొ తానుగళంకమునందకుండునో
యానదియేప్రశస్తమది యైనసెపావనినాఁగనొప్పెడి
స్నానమునుంగమేలనుని దానమునేనరులెంచు పట్టురాన్. 111

మ. అటులంబల్కెడివారు మెచ్చికొనఁనా నాధిక్యముంగన్నదై
పటుశోభం జెలువొందు కృష్ణతనదౌ ప్రావీణ్యముంజూపవ
చ్చుటకద్దేతరుణంబదట్లయిననే శోభించుసంచెన్నబ
ల్డిటమానమ్మక మేర్పడెందొలుతసం దేహంబులింకుండునే. 112

ఉ. ఆనదిభూమికిండిగిన నన్ని నదీనదములమ్మాహాత్మ్యముం
బూనిచెలంగునెల్లెడలఁ బూతము తోచు నెసంగఁజేసెడి
న్నానినిఁగూడనద్దేతను వర్ణనచేసినఁజాలుఁ బాపము
ల్మానిచిపున్నెముం బెనుచు మర్త్యులకద్దొకటేకదాసదా. 113

చ. ముసురుచునున్నవారిపుడు మూర్ఖులుభూతలమందు మూఢులం
బసులఁ దరింపఁజేయునగు బ్రహ్మకునైనఁ దరంబె మూర్ఖుల
స్వసతిగఁ దేర్పఁగృష్ణయను వాహినికేతగునల్ల శక్తియుం
చుసురలుమానులుంబలుకు చొప్పునునప్పుడయొప్పెఁ జెప్పఁగన్. 114

తే-గీ. అట్టియెడలనరుండునా రాయణుండు, మఱియువైకుంఠకృష్ణనామములఁదనరు
పుండరీకాక్షుఁ దేప్రార్థితుండగుటను, కృష్ణభూమికిఁగొనివచ్చెఁ గృష్ణఁదందు.

ఉ. ఆనదిధాత్రినేర్పడెనె యర్కనిధీధితినంధకారము
ల్మానువిధానఁ బాపములు ప్రమగ్గనుదొల్లిటియట్టుపుట్టఁగా
నూనవదేమిచోద్యమొకొ యొక్కొకచోనిసుమంతయుండినం
గానితదాఖ్యసంస్మరణఁ గాలియుఁ దూలియు గాలిఁ దేలెడిన్. 116

చ. జననిసటండగాఁ గొనిన సత్సుతలానదులెల్ల నైజమౌ
ఘనతమతింతయై ప్రసరఁగా ప్రిలుచునుండ ధరాస్థలంబుచె
న్నునసుకలోకముం జెనకు నూతనమై భవమందెనాఁటఁగో
లెనునరులిష్టసిద్ధిఁగను లెక్కకునెక్కిరిపెక్కుచక్కులన్. 117

మ. ఎవరేపర్వములందు నాస్థపడియా కృష్ణానదిన్ గ్రుంకిడ
న్భవముం బొందని సత్పదంబుఁగను లేపాటిల్లుచుండంగఁ బ్రా
భవమద్దందుటకేమి లెక్కయపుడే ప్రాముఖ్యముం గాంచెసా
ధువరుల్ ప్రస్తుతిచేయఁ జేయజగమందుం గీర్తివ్యాపించుటల్. 118

ఉ. నాఁటికినేఁటికొక్కగతి నవ్విలసిల్లెడిఁగాదె కృష్ణపా
పాటవికగ్నియైపాడమి నట్టిదితచ్చరితంబువిన్ననే
చేటునుబొందరేఁ రులున్ చేరిభజించినఁగల్గుపున్నెమీ
పాటిదటంచుఁ జెప్పుటకు బ్రహ్మకునైనఁ దరంబె కావునన్ 119

కం. నదులందుముఖ్యమైనది, విదితంబగుకృష్ణయొకఁడె వివరింపంగా
నదియొదవఁగుదిరికంగనెఁ, గదకొదవనమల్పెలాంగఁగను మునులారా. 120

చ. అనుచునురోమహర్షణిన యంబుగఁ జెప్పినగాథవిన్నయా
మునులల కృష్ణభూమిపయి మున్నెటఁ బుట్టెనెటేగుదెంచెనే
ఘనతలవెందు నేర్పడియెఁ గాలగళాంబుజనాభులేడనే
ననువులుగాంచి నిల్చిరెయు దంతయుఁ జెప్పవెనాఁగఁ దెల్పెడిన్ 121

నాగబంధ చంపకమాల.

సురలుమునుల్ నినున్ మదిని జూచివిచిత్రపు రూపమంచుఁ బెం
పరమగునాస్థ నెన్నముద పద్మపథంబున మస్తువయ్యపు
ష్కరరుచులీను సీమహిత శాంతమెయిచ్చునె యీనిజంబుఁదా
నిరవధి పల్వురట్లనిన నిర్గుపసాను మనాధయిద్ధరన్. 122

చతుర్థపాదగోపనకందము.

ఘననుతిగదని యనుక్రమ, మునవాసుల్దానమూని ముడిచికడనుజే
గొనునున్నదు శుభదేవా, ఘనుగనినున్ మనసునసిడి కనుఁగొనుదుభవా. 123

కం. శ్రీదక్షిణాస్య కరుణా, సాదితకవితావిలాసి చతురత్రాసన్
నాదెళ్ల పురుషోత్తముఁ, డాదటఁ గృష్ణకథమొదటి యాశ్వాసమిటుల్. 124

కృష్ణానదీమాహాత్మ్యము.

ద్వితీయాశ్వాసము.

కం. శ్రీచంద్రార్ధాభరణా, వాచాతీతప్రభావ వారణహరణా
యాచకబుధభరణామా, రీచాంతకదేవయవధరింపఁగదయ్యా. 1

శా. చేవంబాసి జగంబటుండఁగనురక్షింపంగనున్నట్టియా
శ్రీవైకుంఠుఁడెఱింగిపొందొనరఁగాఁ జేయంగనుంకించుచో
దేవేంద్రాదులు తన్ను వేఁడుకొనఁబుద్ధిం గొంత చింతించియు
న్వేవేధాత్రికిఁ గృష్ణఁడించికొనిరా వేయంచు స్వభ్రాతకున్. 2

కం. నియమించి యనుపఁగృష్ణుఁడు, పయనంబై యేగియదుగఁ బద్మాసనుఁడా
వయినంబు నెఱిఁగికృష్ణను, రయమున దయసేయుమనఁగ రహిఁ నీకొనియెన్. 3

చ. తగినముహూర్తమొక్కటివి ధాతయె యేర్పఱుపంగ వేడుకం
దగుచుసమస్తదేవతలుఁ దత్పతులున్ దిగధీశసమ్మును
ల్మిగులఁ బ్రమోదమందుచుఁ జలింపని దివ్యసుఖంబులింకము
న్నగునను నాసఁగొల్పుచును హాయులు గాఁదనవెంట వెల్వడన్. 4

సీ. అతసీసుమచ్ఛాయ యతిశయరమణీయ, కాంతిఁగలుగఁజేయఁ గళలు డాయ
నీలోత్పలముదాయ నేత్రంబులటమేయ, సౌందర్యమెడఁబాయఁ జాలకీయ
బహుభూషణనికాయ పటురత్నసంధాయ, కనవమ్ముదుచ్ఛాయ యినునిరోయ
వరపీతకౌశేయ వసనభుజోపేయ, చక్రాదిసముదాయ సంజ్ఞజ్ఞేయ

తే-గీ. మగుడువిష్ణ్వంశమైనయా యనైవదాయ, బలయటంచును నతిసేయ వలనుగోయ
గిరికిసురముని మహనీయ షరులు డాయ, నయమదయ సేయఁగృష్ణ విజయము సేయ. 5

సీ. సకలలోకావన సామర్థ్యమొదవించు, పాత్రిభవంబతిశయప్రతిభనీన
మున్ను వెల్వడఁగన్న యన్నినదులకన్న, మిన్నతానానన్న యెన్నికన్న
పెన్నంటిరియేతెంచు విష్ణ్వీశ్వరాదిగీ, ర్వాణసంఘుస్తుతి రాణనూన
కొన్నినవిల్లున్న మిన్నను దాఁగన్న, యన్నల్లనయ్యన్న పన్న నెన్నఁ

తే-గీ. గలుగు మహిమాతిశయము వేకళలఁగానఁ, బడనొనర్పంగఁ గీర్తిన ల్గడలఁబూన
దీధితులఁబర్వగాను దేదీప్యమాన, వైభవారంభమేర్పడ శోభతోన. 6

సీ. తనముఖద్యుతిసుధాధామబింబంబును, దఱుగఁజేసెడిమేటి తరబడిఁగన
తనదేహకాంతులు ఘనతటిల్లతలకు, నిలుకడనీకుండు కొలఁదిఁగన
తనమహోన్నతచారుతరకచభరశుభ్ర, పంక్తి గాలికిఁదూల్చు పదవిఁగన
తననేత్రములువిూన తతినెల్లెడలఁబయ, ల్బారనీకరంజిల్లు సరణిఁగన

తే-గీ. తనదునఖపంక్తితారల మినుకుమినుకు, మనఁగదవ్వునఁబఱపించు ఘనతనుగన
తనదుసౌకర్యమునకుసౌంధర్యమునకుఁ, దానప్రతిరైనయాచాన తగువిధాన. 7

మ. తనవెంటంజనుదెంచు దేవమునిసంఘాతానంబుగానంబుల
న్వినుతింపన్సురదుందుభిస్వనములావేశంబవర్తిల్లఁగా
జనలోకంబునఁబాదమూననెకనెన్సత్తాపసశ్రేష్ఠునో
కృనినిష్ఠాన్వితుఁజిత్పవిభామహితుయోగాభ్యస్తదీక్షాయుతున్. 8

ఉ. ఆమునిఁగాంచినట్టిత్రిదశాధిపులెల్లరదెల్ల వారికిం
గామితముల్ఘటింపఁదగుకాలముగాననతండెకండొతా
నేమనునోయటంచుగుర మిత్తమటంచనికొంచునుండఁగా
నామెయుచెల్లఁదానకని యాతనిమ్రోలఁబ్రసన్నయైయునున్. 9

మ. మునినాథాగ్రణిసహ్యభూమిధరసన్మోదంబుతో నీవున
న్ననుపాసించు విధంబెఱింగితినినీ నోముల్ఫలింపంగను
న్వినునీపుత్రికనైధరంబాడముదన్విఖ్యాతినీవందఁగా
ననువౌలెమ్మిఁకనాఁగనుద్దెలచిబ్రహ్మానందనిర్మగ్నుఁడై. 10

ఉ. ఆమునిలేచిమ్రొక్కియుఁగృతాంజలియైయును నాపెతోడన
మ్మామహిమాఢ్యయీధరణిమండలమందలరంగఁగందువం
చేమునువింటినీకరుణ నేగతిఁగందునొయంచునుంటినా
నోముఫలింపఁజేసితివ సుంగృతకృత్యుఁగఁజేసియంచనన్. 11

చ. వినియదియప్డునిర్జరులు విస్మయమందిరిసహ్యభూమిభృ
న్మనినిదదీప్సితార్థమును మున్నెయెఱింగినశక్తిశక్తికిం
జనువటులందనానుచు క్ష్మాధరరాజొనరించుయుక్తికిం
బొనరినభక్తికాయమయుఁ బూనినరక్తికినన్నుసూక్తికిన్. 12

మ. అనువుత్పత్తికినిట్టులేర్పడుటకున్ సానందులై దేవత
లనుఁగోదేవినుతించి యానఁగొనిసాఁగన్మౌనియాయమ్మయు
న్వేను వెంటం జనెనాఁపెఁగొల్చుచునెయూ వేల్పుల్తదీశాళియుం
జనిరాపొందికఁజేరిరెల్లరపుడా సహ్యాద్రిపైఁబ్రీతితోన్. 13

ఉ. చేరఁదదాపగన్భువికిఁ జేర్చినకృష్ణుఁడు భూధరంబుపై
శ్రీరమణీయమై భవ విశేషములందగు శృంగపంక్తిలోఁ
జారుతరంబుదీర్ఘ ముపి కాలముగానొకదానిఁ గాంచియ
ద్ధారయనంచితస్థలమ టంచుమనంబున నెంచిచూడఁగన్. 14

చ. అదిమునుస్రష్టసృష్టికిమహత్వముఁ గల్గఁగఁ జేసి కొందఱం
చెదనుదలంచి సత్తపము హీనమనోబలమెచ్చరింపఁగా
మొదలిడిచేసిసిద్ధిఁ గను ముఖ్యగిరీంద్రము బ్రహ్మపేరనే
విదితమదై చెలంగునని వేద్యమునయ్యెను వేడ్కమీఱఁగన్. 15

మ. అటఁగృష్ణుండమరాళికన్గొనఁగ శ్వేతాశ్వత్థమైయొప్పెడిం
బటుశాఖాంచితపల్లవాభరణశోభారమ్యమైయొప్పునా
విటపిశ్రేష్ఠము వృక్షరాజమనచు న్వేల్పుల్ప్రశంసాయుతుల్
జటినాథుల్గణియించి వేదవిధిఁబూజల్సల్పి మ్రొక్కంగనే. 16

చ. కలకలలాడుచున్నగుచుఁ గానఁగవచ్చుచు మ్రుచ్చటించుచుం
జెలఁగుచునున్నకృష్ణయల జేజెలుపూజలభ్రాంతినున్నఁదాఁ
బోలువఁదిరోహితత్వమును బొందియుటంచలుఁగానసైతిగా
నలతరుమూలరాజమునఁ దప్పుడవెల్వడెవారిధారయై. 17

ఉ. మ్రోగెనుదేవదుందుభులు ముద్దుగనచ్చరలాడిరప్పుడే
తోఁగఁగఁజేసెమేఘములు దోహలదాద్భుతపుష్పవృష్టుల
న్మూఁగినవారినెల్లరఁ బ్రమోదమతీతమదైకనుంగొన
న్వాఁగెనుగృష్ణనెమ్మదిని సాధువిధానమదేకదా సదా. 18

కం. కనబ్రహ్మగిరికిదక్షిణ, మునవేదగిరీంద్రమొప్పు మూర్తీభావం
బుననిగమచయముతపము, నొనుచేయుటఁ జేరటోదవె ముఖ్యమదియనన్. 19

చ. మడుగొకఁడాగిరిద్వితయ మధ్యమునందనరారునప్డట
న్వడిసెఁగవంగనామలక వృక్షముశంకరుఁడానఁజేసియా
యడుగునవేరులందొదవి యాపగయొక్కటిచూపనెన్నఁగా
వడలెమహేశ్వరాజ్ఞనది వేణియనందగుపేరనొప్పుచున్. 20

ఉ. ఈడుగజోడుగా వెలసి యేర్పడియుండ్రుమహేశ్వరుల్భువిం
బోడిమినిట్టిరూపములు పొందిరనంగను కృష్ణవేణనాఁ
దోడనెయైక్యభావమును దోఁపఁగఁజేయఁగడంగి రేయనం
గూడికగానవచ్చెనటఁ గూడినవేల్పులకూటముబ్బఁగన్ 21

కం. రంగగుకృష్ణావేణా, సంగమదేశంబువిబుధ సంస్తుత్యంబై
లింగాలంకృతమైతగు, సంగమనాథార్చనంబు సాయుజ్యదమౌ. 22

చ. అలనదులట్లుపుట్టినమహాతరురాజములాదిగాఁగనీ
కలిసినమేరలోఁదనరఁ గల్మషదూరతకాస్పదంబులై
వెలసినతీర్థముల్శివుని విష్ణునిధాతృనిపేర్లఁదొంటియా
మలకసరోవరంబుసుర మాన్యమగణ్యఫలప్రదంబునౌ. 23

ఆ. కృష్ణవేణఁగూడి కృష్ణవేణియనంగఁ, బేరుపొందెమిగులఁ బృథ్వియందు
నొనరిసాఁగునెడల నొకఁటఁగనుద్మినీ, సంగమస్థలంబెసుగేఁదొలుత. 24

తే-గీ. మనుజుఁడుసహస్రగాయత్రిమహితజపము, మఱియువారణజపమాడ నెఱపెనేని
సర్వపాపంబులనుబాసి శాంతిదాంతి సప్రమత్తుండుతానయి యలరుజగతి. 25

చ. నెలఁకువఁగన్నదాపిదప నిర్ఝరతీర్థమువర్ణనీయమై
కలిపురుషుండువంపనతి కాయసమాహ్వయదుష్టరాక్షసుం
డలమటఁబూన్చిసజ్జనుల నాపదలంజొరఁజేసియయ్యెడ
న్నిలయయిడాఁగఁగృష్ణతెలి నెంగరగించెఁబ్రవాహతీవ్రతన్. 26

మ. అటులన్ధూర్తనిశాటమర్దనముఁ దా నవ్వేళఁ గావించెనా
తటినీరత్నముదానఁజేసియదిశుద్ధత్వంబునస్మిసెన
చ్చటనేఁడేనతిభక్తిస్నానజపము ల్సంధ్యావిధుల్తీర్చికోఁ
గుటిలత్వంబెడఁబాసి పూతుఁడగుచు న్గోలోకమందొప్పెడిన్. 27

ఉ. అంతటనొప్పుతీర్థమువిహంగమనామకమండజేశ్వరుం
డెంతయునిష్ఠఁజేసితప మీప్సితముల్సమకూరనాసుధం
బంతమునన్గ్రహించికొను బల్మినిభాగ్యమునందుపట్టిదా
చెంతసదాశివుండునివసించునుస్నాతలఁబ్రీతిఁబ్రోవఁగన్. 28

ఉ. భైరవతీర్థమంతఁదగు భక్తసురద్రుమశంకరుండటం
గౌరవమొప్పనిల్చును కల్మషదూరతకై భయంకరా
కారుఁడటౌచుభైరవుఁడు కల్గినపట్టది క్షేత్రనాథుఁడా
ధీరుఁడెవానిఁగొల్చినన తీతఫలంబతఁడిచ్చునిచ్చలున్. 29

కం. అటఁబ్రవహించెడికృష్ణా, తటినీనీరంబుపసిడి తళుకుననొప్పుం
గుటిలత్వంబెడఁబాపెడి, పటిమముఁబ్రకటింపనటులఁ బరగుననంగన్. 30

తే-గీ. వాసుకిక్షేత్రమనునది వాసికెక్కు, యంతనలరారునాగేశ్వ రాహ్వయుఁడయి
శివుఁడువాసుకిచేతనర్చితుఁడటయ్యెఁ, గనస్వయంభూతలింగంబుఁగలుమనుడుగు

కం. దానికినుత్తరమున నొక, కోనన్వసియించియొప్పు కుంభేశ్వరుఁడే
మానవుఁడు భక్తిఁ గొలిచినఁ, దానిలుకడఁ గాంచు గిరిశధామమునందున్. 32

శా. పౌలస్త్యాఖ్యము తీర్థమంతనలరుం బంకేజరుట్పోత్రిహృ
త్తైలానందుఁడొకప్పుడై యతనిసం తృప్తుండుగాఁ జేసియుం
బౌలస్త్యేశ్వరనామమందు శివుఁడా పట్టందుఁ జూపట్టు బా
పాలంబాఱఁగఁ దోలి కోర్కెలొసఁగు న్భక్తాళి సేవింపనే. 33

కం. పరఁగెడిదానికిఁ దూర్పున, మఱియొక తీర్థంబు మహిత మార్కండేయే
శ్వరలింగమచ్చటం దగు, వరతటినీరత్నమటకుఁ బ్రవహించుచు రాన్. 34

తే-గీ. మాననీయమార్కండేయ మౌనినిష్ఠఁ, దా సమర్చించు లింగము దరికిఁ జేర
వచ్చు నావాహినీమణి యొచ్చెతింగి, మున్నె ఱంగినతించెవ మ్ముందొఱంగి. 35

శా. అమ్మా పావనినిర్మలాంగి మహితా యజ్ఞాసనుండెప్డుని
న్సమ్మానంబునఁ గొల్వనొప్పు చఘము ల్శాంతింపఁగాఁ జేయనే
యిమ్మర్త్యాలయమీవు మెట్టితిదియే యెన్నంగ నీకీర్తి కా
సామ్మోయుష్మచ్చిదాకృతీయరసితి న్నాకృష్ణవేణీశ్వరీ. 36

చ. తలఁచినయట్టులొప్పుదువు తత్క్షణమే తగు రూపమందఁగాఁ
గలుగు మహత్త్వమేర్పడుటఁ గా దె త్రిమూర్తులు లోకపంక్తియు
న్వెలయఁగఁ జేసి చూపుదువు వింతలదంతయునీవకా దెయో
లలితపరాంబ శాంకరివి లక్ష్మివి వాణివి కృష్ణవేణివా. 37

మ. హరియిల్లేర్పడనైన రూపమనిని న్నార్యుల్ప్రశంసింతురా
హరియే నీవయి లోకరక్షణము చే యంబూని యున్నట్టియా
తెఱఁగుం జూచినఁ జిత్కళావతివి సందేహంబె యేరూపమే
వరుసం దాల్చినఁ దాల్తు నీకుఁ గలచే వంకృష్ణవేణీశ్వరీ. 38

శా. భూలోకంబునఁ బాపమెచ్చుగుటచేఁ బోకార్పఁగా నెంచి యీ
లీలం బూనిన దివ్యరూపమిది ప్రాలేయాంశుబింబాస్యవై
యీలోనుందు వెలుంగు వారికెపుడా త్మేచ్ఛానుకూలంబుగా
మేలీయన్నమకట్టి పోవఁగసుర మ్మా కృష్ణవేణీశ్వరీ. 39

మ. విమలంబౌ జలమంచు నందఱుఁ గ న్విస్పష్టమై యుండుటం
దమితో స్నానమొపానమో యొనరుపం దామిచ్చగింత్రంత నే
మమున న్యత్నమొనర్చి నిక్కలుమత న్మాహాత్మ్యముం గంద్రటం
చమరం దాల్చితి వీజలాకృతి నమే యా కృష్ణవేణీశ్వరీ. 40

కం. అని మార్కండేయమహా, మునిపానరించినవినుతికి ముదమందియుఁ ద
ర్శనమొసఁగి వరము వేఁడుమి, యనఁగ నెమునిపలికె విబుధు లచ్చెరువందన్. 41

చ. కొలిచితి సేమహేశ్వరునిఁ గొల్లగ నాయువు లబ్ధమయ్యెనా
బలిమికి దీటుగా నతనిఁ బంకజలోచను నిన్ను నెన్నఁగాఁ
గలిగెడి భక్తిలక్ష్యమును గట్టడి యెల్లెడ నొప్పునట్లుగా
వలనగునట్టులోకృవర వాక్యముపల్కవె తల్లి నావనెన్. 42

ఉ. మెచ్చితి నిచ్చితిన్వరము మేదిని నేమను జుండుగా నితా
వచ్చియిటన్మనింగినను వర్ణ నసీవనినట్లొనర్చినం
బొచ్చెము లేని యాయువును బొందిసుఖించెడినంచు నట్టిదా
పెచ్చునఁ దన్మునిప్రవరు పేరను కుంజిలుతీర్థ మద్దగున్. 43

ఆ. బ్రహ్మనిర్మితములు పరగు విశాలాదు, లైదునదులు కూడె నాడఁ గృష్ణ
నగును మిగుల రమ్యమా ప్రదేశంబని, విబుధుల చటనిల్చు వేడ్కనుండ్రు. 44

కం. ఇచ్చను స్నానం బొనరిచి, యచ్చటి యాలింగమూర్తి నర్చింపఁగ నే
యొచ్చెఁగు నాయువరోగత, మచ్చిక పడి యేగుచంద్రు మానులు ప్రీతిన్. 45

మ. అటఁగుజ్జేశ్వర తీర్థమొప్పు నరుఁ డేఁడాడం గృతస్నానుఁడై
పటుకుజ్జేశసమర్చనం బొనరుపం బ్రాముఖ్యముం గాంచిత
న్నిటలాక్షాలయ రౌప్యభూధరమున న్నిత్యంబు రంజిల్లెడి
న్నిటమాలీవినిదాని పార్శ్వగ శమహా తీర్థంబు సాన్నిధ్యమే. 6

ఉ. నల్లనినూవులందునిచి నంగనుచుండనె యింద్రజాలమై
తెల్లనివౌను గ్రుంకులిడ దివ్యదృగీక్షణమబ్బ దేవత
లొక్కల్లఁ గఁగానుపించెదరు కోర్కెలుతీర్చగ రేమి చెప్పరం
జిల్లెడినద్ది మేటిదగు క్షేత్రమసంగధరాస్థలంబునన్. 47

తే-గీ. ఒకకమాసముదీక్షనటుండి స్నానమ, మనుదినముఁ జేయ బ్రహ్మహత్యాదిదోష
మైనవీడెడిఁ గలిగెడి నధికఫలము, పిదపనఘ హరియను పేరి నదికలిసెను. 48

ఉ. సంగమతీర్థమందెవఁడు స్నానమొనర్చినఁ బూర్వపాపని
స్సంగతిఁ గాంచుఁ బొచితము సల్పిరొకానొకసింబునీతుఁ జే
యంగఁ దలంప నచ్చటికి నంపిన మేలట లక్షసంఖ్యచే
యంగను నిత్యమంత్రజప మందెడిముక్తినిఁ కేటికాపెరల్. 49

మత్త. సప్తసాగర సంగమాహ్వయ శస్తతీర్థముకద్దటా
సప్తవార్ధులు కృష్ణఁ గల్గొన పోఁగి రానదిఁ గూడసం

ప్రాప్తమయ్యెన దాడనందును బన్నమందవగాహనం
బాప్తతంబొన రింపఁగల్గున నంతపుణ్యము ముక్తియుక్. 50

తే. కౌశికీతీర్థమంతటఁ గలదు మున్ను, కౌశికుండోరెము నుమాని ఘనతపంబు
నచటఁ జేయుటఁ బేర్కొలయ్యెదాని, మహిమవర్ణింపనశమానె మాద్విజులకు. 51

సీ. నిరతయోగాభ్యాస నిష్ఠతోనూర్ధ్వరే, తస్కులౌమునులకుఁ దగుఫలమును
అల్లతీరమునందు నధివసించెడిజంతు, పాళిపొందుచునుండుఁ బ్రతిదినమును
వరకాశికాపురి మరణంబునందినఁ, దాలభియించునుత్తమపదమును
హరివాసనమ్మునం దవగాహమాతీర్థ, మందాచరించువాఁ డందుకొనును

తే-గీ. అల్లతీర్థజలంబుల యందుసోఁకె, వీచుమారుత మొక్కింత రామకొనినఁ
జాలుఁ బాపచయంబులు కాలిపోవు, విష్ణులోకనివాసంబు వెంటనెతగు. 52

తే-గీ. దివ్యసప్తమలోద్ధార తీర్థమొప్పు, స్నానమందాచరించియా సాంబుఁ గొలువఁ
దూర్చియున్నెన్కఁబదునాలుగుతరములను, దాఁదరింపఁగఁ జేయుమధన్యతఁ గను.

కం. కులతాగకతీర్థంబిఁకఁ, గలదట శౌనకుఁడు యాగ కర్మముఁ జేయ
స్థలసిరిసురలు హవిస్సుం, గలిసి భుజింపంగఁ దమకుఁ గలరూపములన్. 54

కం. కులమెల్లఁ బావనంబగు, జలకంబట నాడనచటి శంకరుఁ గొల్వం
గలభించును సారూప్యము, కలదంతట భారతాఖ్య ఘనతీర్థమొగిన్.

తే-గీ. మున్ను దుష్యంతపుత్త్రుఁడు జన్నమాడ, నొనరుపంగ నదుత్తమ మనఁగఁ బరగ
దానస్నానంబుఁ గావించు మానవునకు, సకలసంపదలు లభించుఁ బ్రకటితమిది. 56

మ. మునితీర్థంబని దాని తూర్పునఁ దగు న్మున్నొక్కమాటా ఋషు
ల్లునకృష్ణానదిఁ బూజసేయుటకునై కాంక్షించిపూర్తైనెలుం
గొనిరాదర్శనమీక తద్ధృమలసంక్షోచంబుఁ గల్పింపభ
క్తినివారల్నుతియించి రొక్కమొగినార్తిం గృష్ణవేణీశ్వరిన్. 57

శా. తల్లీ నీవె సమస్తలోకములకాధారంబటంచొంచిమా
యుల్లంబుల్భవదంఘ్రిపంకజమునం దుంచంగ వాంఛింతుమే
పిల్లల్వేఁడ్రనియెంచి మమ్మనిశముం బ్రేమింతువంచుందుమే
తల్లీ లల్మము నారయంగనౌకొమా శ్రీకృష్ణవేణీశ్వరీ. 58

మ. ఘనభక్తిన్నినుఁ గొల్చుచుండుటకునే కాంక్షించి నీతీరమం
దును మేమున్నటిమిమ్ము సాకుటకు నే దూరంబుగాకీవుఁ జెం
తనెయుండేటికిఁ దల్లి బిడ్డలకు నీ తబ్బిబ్బులిష్టంబుతోఁ
గనిపింపంగదె తప్పునైపఁగదె వే శ్రీకృష్ణవేణీశ్వరీ. 59

శా. లోకంబందఘుమార్చి పున్నెమునవీ లుంజేసిచొప్పంగ నీ
శోకంబుట్టితివిష్ణుసిద్ధిఁ గనితో శుద్ధాత్మచిద్రూపిణీ
యాకేల్మోడిచి మ్రొక్కుచుందుమిదిగో హృద్వ్యాధిఁ గాన్పించున
ట్లేకానంబడఁగాఁ బ్రయత్నపడిరావే కృష్ణవేణీశ్వరీ. 60

కం. అనిమునుకొని మునులనఁగనె, ఘనశంఖము చక్రములును గరములఁ దనరం
గను బీతవసన మొప్పఁగ, వనజేక్షణ దళితదైత్యుఁడై ఖరినిలిచెన్. 61

ఉ. సాగిలిమ్రొక్కి లేచియును సంయములెల్లరు పూజసేయఁగా
బాగగుసంతసంబుఁ గని వారలకోర్కెలు మున్ను తీర్చియు
న్నాఁగను రెండుపాయలుగ సంగమమొక్కెడనొందె క్షేత్రమా
లాగున నేర్పడంగనిన లంకయటన్మనుతీర్థమొప్పెడున్. 62

చ. మనువునసమ్మునీంద్రులు సమర్చనముం బొనరించుటం గదా
మధువనుపేరుదండెనట మజ్జనమాడినమానవాళికి
న్విధివిహితంబుగాఁ గ్రతువు వేడ్కనొనర్చినపున్నెమబ్బెడు
న్నిధువనమల్లపాయలకు నెప్పునొప్పు సురప్రాదంబటన్. 63

ఉ. క్రీడలుసల్పుచుండెదరు కిన్నరులప్సరలెల్ల దేవత
ల్కూడియటొక్కమాసమెపుఁ గూడిననిష్ఠమునుంగుచుండఁగాఁ
గూడును వారిఁ గన్గొనుట కోరినఁ గూటమిశూడ సంధిలుం
గూడదదంచెదందలఁచి కొన్నను ముక్తిఘటిల్లునంతటన్. 64

కం. క్రమపడి గాయత్రీమంత్రమును బురశ్చరణమూని ధన్యతఁ గనుశం
కమహాముని తీర్థము తగు, నిముసంబటనిలువఁ జాలు నిర్మలుఁడగున్. 65

కం. ఇది సిద్ధక్షేత్రంబన, విదితంబగు యోగివరులు వేవేలీడ
న్మదమందిరి సిద్ధతఁ గని, పదపడి శూర్పారకాఖ్య పటుతీర్థంబౌ. 66

తే-గీ. అద్దితీర్థోత్తమంబయి పొల్చుకూడఁ, బరశురాముండుకననుండుఁ బ్రత్యుదయము
దానిమాహాత్మ్యముం జెప్పఁదఱుగదుగద్య వరుసగణియించికొంచునూఱ్వత్సరములు.

కం. కలదిఁక జంబూతీర్థం, బలశంకరుజాంబవంతుఁ డర్చించెనటం
బలుజంబూవృక్షములుం, గలవచ్చట వాని పేరు గనెనదియొకొనాన్. 68

చ. జతపడునిష్టవచ్చటను స్నానము దానము నాచరించి బ
ల్కుతుకముతోడ శంకరునిఁ గోరి భజించినముక్తపాపుఁడై
సతతము సత్యలోకమున సంతసమొప్పవసించునంతనా
యతిశతలింగతీర్థమను నట్టిది ముక్తిదమొప్పునారయన్. 69

తే-గీ. క్రౌంచముని సిద్ధిఁ బొందిన క్రౌంచతీర్థ, మెదురనుత్తరదిశయందు విదురుఁడును ను
యజ్ఞ మొనరించినట్టిదౌ యజ్ఞవాట, తీర్థమను నదియుంగూడఁ దేజరిల్లు. 70

కం. భయభక్తినియతి నొప్పెడి, నయమున నేఁడైన నచట స్నానము చేయ
న్హయమేధఫలము చిక్కును, భయలోకసుఖంబుగలుగుఁ బాపముడంగున్. 71

మ. ఒకమాత్రాడకుఁ గృష్ణవేణిఁ గొలువం బ్రోత్సాహియై కార్తికే
యకుమారుండరుదేఁ దదంబయును రా నచ్చోస్స్వయంవ్యక్తుఁడై
యకలంకేశ్వరుఁ డుద్భవించెఁ బ్రమథా ద్యభ్యర్చితుండై వినా
యకుఁడుం దాఁ బొడసూపెనయ్యది కుమారాభిఖ్యతీర్థంబగున్. 72

సీ. అవట నేఁడేనిఁ గృ తావగాహుండుగా, శుద్ధుఁడై యిష్టార్థ సిద్ధిఁ గనును
పార్వతీశ్వరులను బ్రహ్మణ్యు సేవింప, నెదఁ గోరనేనింద్ర పదవిఁ గనును
స్వప్రమభక్తుండుగా సాపత్యముం గూడ, గణనాథు భజియింపఁ గలుగఁ గనును
పూర్వజన్మార్జిత సర్వాఘనాశమై, బ్రాహ్మణుఁడై పుట్టు పథముఁ గనును

తే-గీ. ఆడఁ గార్తికపూర్ణిమ నాఁడు కొమరు, సామి సేవింపఁగా నేడు జన్మములను
ఒప్పఁ బ్రభుతనిఁక శివసాయుజ్యమందు, నామహాశివరాత్రియం దభవుఁ గొలువ.

కం. స్నానము నుజపముదపమును, దానంబులు హోమములును దానచ్చోనే
మానవుఁ డొనర్పనైనన, నూనఫలంబక్షయముగ నొందువరమదౌ. [నతఁడు

తే-గీ. తనయు నాదిత్యహృదయ తీర్థంబు పిదపఁ, గ్రుంకియటఁ గాంచు భాస్కరుఁ గొలుచు
రవినిజోరఁబు నరావృత్తి రహితమైన, బ్రహ్మలోకనివాసస త్పదవియబ్బు. 75

కం. అమరుని గనస్త్రకాసం, గమతీర్థంబుద్భవించె గరళగళుఁడు స్నా
నమటం జేయునతఁడు గను, నమలంబగు ముక్తిపదము నాపైనరయన్. 76

తే-గీ. కలదు వాల్మీకితీర్థ మాఘనుఁడు విష్ణుఁ, గొలిచి సర్వజ్ఞతఁ గవిత్వమిలఁ బడసెను
స్నానమునఁ బ్రజ్ఞ మేధయు హీనతులగు, దీని కావలఁ గద్దు సిద్ధిప్రదంబు. 77

చ. జనకమహీశుఁడంబునిధి జాతభజించి కుమారి నొదునం
చును బలికించి సంతసిలు చోటది యచ్చట స్త్రీలు పూరషు
ల్మనుకలు వెట్టసంపదల ముగ్గదరట్లిఁక ముద్గలాఖ్యమా
జనసుతతీర్థ మొప్పునట స్నానమొనర్చిన స్వర్గము బ్బెడున్. 78

ఉ. స్కందపురాఖ్యతీర్థ మురు కాశిలునీశ్వరపాదయుగ్మమం
దందమువిూఱ నొక్క శిల యందుఁ గనంబడు నాడఁ గ్రుంకి నం
గందురు రుద్రలోకమును స్కందుని సేవ ప్రమోదంబు మున్నుగా
నందలు వేలుతీర్థములు భాసిలుఁ గృష్ణకిటట్టుగట్టులన్. 79

చ. తగుఁబదు మూఁడుతీర్థములు దక్షిణతీరమునం దతుల్యము
ల్మిగులఁ బ్రశంసకెక్కునది మేటిదిసంగమతీర్థమద్దిపా
రగతవినూత్న రత్నముల రంజిలునత్తఱిశంబువోలు దే
వగణములుం దదీశ్వరులు వర్ణనచేసెదరెప్డు వానినే. 80

మ. పరమోత్సాహము మీఱ వానులకును బ్రహ్మణ్యుఁ డొక్కస్థలో
దరభావంబునఁ దద్రహస్యము నుపబ్రస్తావించుటం జేసి కొం
దఱెఱుంగ న్సమకూరె నందుమునుఁగ న్ధర్మార్థకామంబులుం
జరమంబైతగు మోక్షసిద్ధియగుని స్సందేహమిద్దెన్నఁగన్. 81

తే-గీ. మనుజుఁడనులోమముగ స్నానమును బొనర్పఁ, సకలపాపనివృత్తియౌనిఁక నతండె
యందుఁ బ్రతిలోమముగమున్న నైనఁ జాలు, నారయంగ జీవన్ముక్తుఁ డగు నిజంబు.

కం. గోపాదతీర్థమాదిగ, నాపట్టులమును కలిదుచు నాహ్నికవిధులిం
కా పితృతర్పణములు నరుఁ, డేపునఁ బొనరించు నంతఁ గృతకృత్యుఁడగున్. 83

సీ. పుడమి నసాలగ్రామ పుర మొప్పునందును, వేదపారగులగు విప్రవరులు
రణశూరులై యొప్పు రాజులర్థాఢ్యులౌ, విణ్మణులంఘ్రిజు ల్వినయనిధులు
పతిభక్తిఁ దనరారు భామనీమణులును, ధర్మపాంచాలిక ల్వారసతులు
వీర్వారు నివసించు వివిధసౌధంబులు, నమలాంబుపూరంబు లగుసరసులు.

తే-గీ. పరగునందుండు సుమతియన్ బ్రాహ్మణుండు, అతనికులసతి ప్రసవింప సుతుడు పుట్టె
గానియొక బ్రహ్మరాక్షసి కాచియుండి, అల్ల పురిటింటి బిడ్డఁ గొంచరిగె సరగ. 84

మ. అదిమాయం గొన్నిపోవఁ బోవ నొకగాఢారణ్యమధ్యంబున
న్విదితప్రజ్ఞుని మాంత్రికుం గనికడు న్భీతిల్లి యచ్చోట నే
వద లెన్బిడ్డని మంత్రవేత్త తన తోర్వం బోయెఁ గానందఱిం
దదియేమాత్ర మెఱుంగకున్కి నటుకు న్వ్యాధుండొకం డేగుటన్. 85

శా. వాఁడాయర్భకుఁ గాంచి తద్రుచిరత న్వర్ణించి సేబాసటం
చాడౌలా సౌబగింతి కన్న విడద య్యారేయటంచప్పుడే
తోడంగొంచిలుసేరి తొయ్యలికి సంతోషంబుగాఁ జూపఁగా
నేడం గాననిమోహమందిసతి చన్నిచ్చెన్ బ్రహింబొంగుచున్. 86

మ. అటులన్వారలు పెంపఁదత్సుతులలో నగేసరుండై యొక
స్ఫటికం బెండిలి యాడి భోయగుమిలో బాగోగు లేర్పాటు చే
యుటకుం గూడిన బుద్ధిశాలియనఁగా నొప్పారి జాత్యర్థసం
ఘటనంబే పొనరించుచుండి కనె వేడ్కం గొండఱన్బిడ్డలన్. 87

కం. ఆవిప్రవ్యాఘుండేటు, లావనమునఁ దిరుగుచుండి యాహారమును
ర్భవమున సేకరించుచు, జీవనమట్టట్టుగాను జేయుచునుండన్. 88

మ. ఒకనాఁ డావనమందుఁ గణ్వముని యాత్రోత్సాహియై వెళ్వడం
గ కపాలందగునట్టి దేవ్రోకానువీఁ కంజోరులే తేఁ సా
త్వికుఁ డాతండ సహాయుండై యడలఁద ద్దీనత్వమీక్షించి బా
ధకచోరావళిఁ బాఱఁదోలి మనిచె స్వానాముని శ్రేష్ఠునిన్. 89

ఉ. దానికిఁ బొంగి మౌనిపతి తద్గుణసంపద సాధుభక్తియు
న్వానికిఁ బోయకట్లమర వచ్చునొకో యని దివ్యదృష్టితోఁ
గానఁగ నెల్లఁ దేటపడఁ గందలయూచినఁ గాంచి కోరి వాఁ
డానయ వేదివల్లి విసె నంతస్వకీయచరిత్ర మేర్పడన్. 90

చ. వినఁగనె భీతివుట్టమది వేదనయేర్పడ నేమితోఁ పకా
మునిపదపద్మయుగ్మమందుఁ దల మోపినను గరుణింప వేతపో
ధననిను వీడనింక నని తద్ధరణీదివిషత్కిరాతుఁడొం
డినపరితాపమంతయును, దేలికనంబడ నేడ్చుచిట్లనున్. 91

శా. ఏ నేజన్మములందుఁ బాపములనెన్నేఁ జేసియుండంగ నా
కీనాఁ డిట్టులదాపరించెనకటా యీ హేయపుంజీవనం
బే నాఁడో, యిసుమంత మంచిపనియే నెట్లో ఘటింపంగ దా
కానంగల్గి తినిన్ను నార్తవరదుం గావంగ దేనన్నిఁకన్. 92

ఉ. వీడ భవత్పదాబ్జములు వీఁడను కాలుఁడు కాఁడు నాకు మీ
కూడిన మోహపాశములు కోసితిరో సితినీసడించితిం
బాడువిధానమిద్దుడు పుణ్యపాచితమున్న యమించినన్ను నీ
వాఁడను గానొనర్పుమిదె వందనమన్నను గణ్వుఁ డిట్లనెన్. 93

మ. కలుషంబుల్తొలఁగించి పావనుఁడు కాఁ గంజేసెడింతీర్థ యా
త్రలె యజ్ఞంబులు సత్తపంబులొనగూర్పంజాలవట్లారయం
గలతీర్థంబులఁ గృష్ణవేణికెనిబ్రక్కంబడ్డ వెచ్చందులో
మలసంహారిణి సంగమంబతులమా మాహాత్మ్యముం గన్నదా. 94

తే.గీ. కలవుపదుమూఁడుతీర్థముల్ఘనములాడ స్నానమొనరింపనను లోమ సరణిఁ బాప
చయమడంచును బ్రతిలోమ సరణి మునుఁగ బొందితోడను కైవల్య మొందఁజేయు,

చ. అనివివరించి వానికది యానటులం గరుణించి పంపఁగా
మునిదయ వాఁడటేగి ఋతి ముగ్గైనిటట్టును లెక్క వెట్టి కొం

చునుబని పూర్తియైనఁగనెఁ జోద్యపు దేవవిమానమందుఁ జే
రెనుదగు వాయుకన్గొనఁగ శ్రీహరిలోకముఁ జేర్చనయ్యెదే. 96

ఆ. అట్టివాఁడటాయె ననుమానముండునే యింక నేరికైన నిట్లగుటకు
ననుచు మవిదితమయ్యె నాత్రయోదశతీర్థ, మహితమహిమలత్య్య రహితులకును. 97

మ. తగుగోపావసమాఖ్యతీర్థమటు మీఁదం గానధేనుప్రభా
వగతం బాడనదం దెముష్వరముగ పాదేశు నర్చించి పెం
పుఁగనంగ న్గెదరేదు గాని యటకుం బోస్నాతులై ధర్మము
ల్తగుమైఁ జేయనలేకుఁ దెంచుని పుడుం దాపేల్పుటావంద్రుఁ దుఃఖా. 98

చ. తనరు ననంతతీర్థము దావహమాదిని దానసంతుఁ డే
వినవిహగేశుఁ బీలిఁ బడి విష్ణుగిరీశులఁ గూర్చి సత్తపం
బొనరిచి మస్తకంబున మహోత్సుకతన్వసియింపఁ జేసికోఁ
గనెఁ గదవారిఁ దద్విధినె కందములింగముఁ గూర్చు మేల్గదే. 99

చ. పరగెడి సూర్యతీర్థమన భానుఁడు నైధ్రువుఁ డన్మహర్షికి
న్వగములు మున్నొసంగ బలు వన్నియఁ గన్న దటేయు స్నాతులై
గురువులొసంగు మంత్రములఁ గూర్మి జపురశ్చరణం బొనర్చిన
న్బిరబిరసిద్ధి యైన ఫలము పేరిమిగా లభియించుచుండెడిన్. 100

ఆ. కుదిరి కోప్పసప్త కోటితీర్థంబన, సేతువునకుఁ గోటి చెలఁగనుండు
సంగమంబె తీర్థ సత్తమంబచ్చట, హరియుఁ గొనియెనుదళ మందొకప్డు. 101

ఆ. చక్రతీర్థమనఁగ శంఖతీర్థంబు నా, నమరు మలిమలాప హారిణియన
దక్షిణమునఁ గాశి తలఁదన్ని నట్టివి, శివుఁడె నెనటఁ దాను జెలఁగుదునని. 102

కం. కలఁడొకఁడు దాల్భ్యుఁ డన్మునిఁ, సలలితముగ నతిథిపూజ సలిపెడి దినముం
దలఁచెనొకప్పుడు గృహమునఁ, గలశాకంబతిథికిఁ గాఁ గానిపొరపడన్. 103

శ్రీపతింజూపిన మార్గమిద్దికడతే రెంగృష్ణవేణీశ్వరీ. 38

మ. తగుచొప్పెదొయదే మదిందవులబో, ధశ్శ్రేయమావీరికి
న్వగపెన్నందు మనంబునందగులనీ వద్దమ్మ నీతమ్ముల
న్దిగనాడందలఁ పంగ నీకు మెదసం, దేహంబులేకుండని
న్నొగిఁ గొల్వం గడతేర్పుమమ్మ మహితా యో కృష్ణవేణీశ్వరీ. 39

చ. అనియిటులొప్పుగించి విడి నాడియథేచ్ఛగ వారలేగన
య్యనుపమధీనిధుల్వడక యానదియొడ్డున మానదీశుతో

నను దినమందె మున్కలిడి యాజలమాస్థను గోరిలుచుండియుం
జనిర బెవిశ్రమించినను సాఁగినఁదీర మెస్స్త్రియాశ్రయంబుగన్. 40

శా. పూర్వోక్తాఖిల తీర్థ రాజములసం పూర్ణప్రయత్నంబుతో
నిర్వర్తించుచు స్నానముఖ్యవిధుల న్నీతంబుగానుంచు వా
శర్వాణి విష్ణు మహేశ్వరిం గొలుచుచు న్సాంగంగ నానాఁటికి
న్సర్వోత్కృష్టత యేర్పడంగనగు మేల్జాడల్కనం గాంచెడిన్. 41

సీ. అలనదీతీరంబు నందేగుచోఁగూరిర, సత్వంబులెదుమైన జడియరుగద
ఒకతల్లి బిడ్డలై యుండినదెటేఁగిరే, తొలియనుబంధముం దలఁపరుగద
సైకతస్థలములఁ జక్కనిగాఢప్పల, రమణీయతలు గన్న భ్రమయరుగద
పలుజంతువులజంటు లలరువిధముఁ గన్న, డెందంబునను మోహ మందరుగద

తే-గీ. ఏమొనర్చినవారినే రేమనెదరు, ఒంటిఁ జనెడి వయస్కుల జంటయారొ
వారిమదినిబ్బరం బెంత పటిమకలదొ, దానిఁ గని పట్టి కారుణ్యమూనెఁ గృష్ణ. 42

చ. ఘనులగు వారికల్మషము కానఁగరాపము మాసెనాఁ గఁద
త్తనుగత కృష్ణచేలములు దైవవశంబదియే విచిత్రమో
కనఁగన శుక్లవస్త్రములు గాఁదమపర్ణము మాఱియొప్పెని
య్యనువెలుఁగంగ నేర్పడిన యాహ్వయమేకద శుక్లతీర్థమా. 43

ఉ. దేవతలున్మహామునులు దీనజనావనరైన కృష్ణస
ద్భావముఁ గాంచి మ్రొక్కుచనఁ బావనుఁడైన యగస్త్యమానియా
దేవిని బెక్కుభంగులను దింపనుతింపఁ బ్రసన్నయై వరం
బీవలెనంచు నిల్వఁగని యిట్లని యెన్మనిస్స్వస్తిముండొగిన్. 44

శా. అంబా నీమహిమాతిరేకమిదియం చారయుచ్చువర్ణింపసా
ధ్యం బామూర్తులకైన నీకుదయచే తంగాని కార్యంబులే
శంబైనంగనరాదు రాదు నినునా స్థం గొల్వ లోపంబు నా
శం బొందింతువు ఘోరపాపములనో జంగృష్ణవేణీశ్వరీ. 45

మ. క్షమతోడన్నినునమ్మువారలకు వాంఛ త్తీఱుటబ్రంబెయి
క్కొమరుం బాయపు జంటనీత మెడఁదం గొన్నట్టుశస్పష్టియు
త్తమశోభన్ఘటియించితీ వరయత్నే త్రంబిద్ది దోషాపహం
బమలుల్గారెప్రజాళి నమ్మియిటుడా యంగృష్ణవేణీశ్వరీ. 46

మ. ఘనసాంబున్మహిమాద్భుతాద్భుతదయన్కై శాంతించియున్నిల్పుచూ
జనముల్పల్పెదు నాతఁడుండునిటని చ్చందానగస్త్యేశుఁడై

యనుమీ క్షేత్రము నాదుపేరఁదగున ట్లద్దేవదీయేప్సితం
బానరున్నాఁడుఁ బ్రసిద్ధి నీమహిమతో నోకృష్ణవేణీశ్వరీ. 47

క. అనవిని యాకోనమునితన, మనమున ఘనశివుని నిలిపి మనవి యొనర్పం
గనె నిలిచెన గస్త్యేశుం, డను నామముతోడ నచట ననువగు రీతిన్. 48

చ. అదియొకపుణ్యతీర్థ మట నాస్థను స్నానమొనర్చి యీశ్వరు
న్నదయుఁ భజించు మానవుని సత్ఫలమెన్నఁగ రాని యంతదా
మొదలె యఘంబుమాసెడిని ముక్తివిధాయకమంత మందిఁకం
బదపడి యల్లజంట చను పట్టున వ్యాఘ్రపురంబు రంజిలెన్. 49

తే-గీ. అనుపమానప్రభావంబు నందునందె, సంగు వ్యాఘ్రేశ్వరాభిఖ్య లింగమూర్తి
అచటి స్నానంబు దానంబు లతిఫలదము, లాడఁగృష్ణను వేణతో వీడియరిగె. 50

క. అలదంపతులే మెంచిరో, తెలిసియొ తెలియకయొ వేణ తెరువు నదరి పైఁ
దొలియట్టె చనఁగ నొక్కటఁ, బొలిచె విమానంబదెక్కి ముక్తిఁగనిరటన్. 51

శా. ముక్తిక్షేత్రమనంగ నొప్పె నదిస మ్మోదంబుతో నాఁడెదా
ముక్తీశుండన నొప్పుచుండెడి నిశంభుం డద్దివం బాదిగా
శక్తింగూడి సమస్తదేవతలు కాంతుం దన్ను సేవింపనే
భక్తుల్గొల్చిన నిష్టసిద్ధి నిడి సంభావించి రక్షించుచున్. 52

మ. జనుఁ డెవ్వండట నిల్చి లక్ష్యమమర స్నానంబు దానంబుఁ జే
సిన ముక్తీశ్వరు భక్తిఁ గొల్చిన సుసంసిద్ధించు నిష్టార్థము
ల్గిన మొక్కండట దీక్షతోడ నిలువ న్దివ్యప్రభావంబుఁ గాం
చును మోక్షంబు నచేతి పండన గనా శుద్ధుండు తానాటచేన్. 53

శా. ఆపై వేణ మహోదధిం గలియనా నాస్థన్యసంభావిస
ల్లాపాలింగనసక్తుఁడై యుతఁడుచా లంబీతినున్నట్టుగా
దీపింపంగల వీచికాప్రతతిచే దృగ్గోచరంబౌడుఁదా
నేపుంజెంది తటాలు నన్నవయనా యొప్పు మార్గంబులన్. 54

మ. తన వెంటన్ స పేగు తెంచు సురలు న్ధాత్రబ్జనాభేశ్వరు
ల్మునిసంఘంబులు విశ్వనొందికనఁ గా ముత్త్రోవలై పాటిచే
రిన వేణా మహిమంబు గానఁబడియె న్లెక్కింపశక్తిత్రయం
బును దానే యగునన్న గుట్టదెలుఁగ న్భూషించిరొక్కమ్మడిన్. 55

చ. ఘనుఁడగు నాపగాధిపతి కాంతను జేరఁగఁ దీసిపోంగఁ గాఁ
గనుఁగొని యొల్లరుం బొగడఁ, గంధరముల్సుమవృష్టి కుమ్మరిం

చెను సురదుందుభుల్ధ్వనులు సేసెను వేడుకనాడి రచ్చర
త్తుక రెనటన్గిరీశుఁడుము దంబున నప్పుడె సంగమేశుఁడై. 56

శా. ఆపట్టిట్టిదటంచుఁ జెప్పఁదరమే యాబ్రహ్మకైనన్మహా
పాపంబుల్కుడుఁజేసి యున్న నరుఁడే పర్వంబునందైనఁదాఁ
జూపట్టంగలఁ డేనట న్విమలుఁడై శోభించి యింకెప్పుడే
లోపంబుండని సద్గతింగనెడుఁ గల్గున్వానికిష్టార్థముల్.

క. స్నానము దానమొనర్చినఁ, బూనిక నా సంగమేశుఁ బూజించిన నా
మానవుఁ డీశ్వరసముఁడను, మానము లేదెన్నఁటికిది మానక జరుగున్. 58

ఉ. వేణయథేచ్ఛ నేఁగఁదను వీడినఁ గృష్ణ మతొక్క త్రోవఁబో
నాణియమంచు నెంచినది నాఁగఁ బృథక్కయి కొంత దవ్వుమా
గాణము దీవిమై విడువఁ గాఁబడు నట్టులఁ బాయెసల్లవి
న్నాణము చెప్పగిప్పనగు నాతగు నామనయట్టి వాండ్రకున్ 59

ఉ. పుట్టిన చోటినుండి యొక పొత్తువవచ్చిన భేదభావమే
యుట్టిపడంగ స్వాంతముల నూహల వెట్టివొ తేలెనాధుచే
పట్టెడినాఁటిగుట్టిదిస పత్నులు సోదరులైన నేమి చూ
పట్టునె యొర్వొకర్కొకరి భాగ్యము చెంతల నిల్చి కానఁగన్. 60

క. అతులులకై నందమతమ, మతములకనువైన విధినె మార్గములరయ
న్గతపడుఁగతులతి హితముగ, నితరుల జతస్థితికి కాని యదిగతిక గునే. 61

తే-గీ. లోకమునకిట్టి నీతిని వీకఁ దెలుప, నై నయట్టుల నేర్పడ్డ వైనమిద్ది
వేణ విడి కృష్ణ వెడలఁగా వెలసె ముందుఁ, జిత్రముగను సుబ్రహ్మణ్యక్షేత్ర మొకటి

శా. ఆక్షేత్రంబునఁ జేసి స్నానమును నుం డాస్కందు నర్చింపనా
దీక్షన్నిల్చినఁ బెక్కు ఘంబులడఁగుం దృప్తిన్వహింపన్నినా
పేక్షుత్తీఱును బాడిపంటలమరు న్భృత్యాళి నాస్తోఘము
న్రక్షింపంగల శోభనాప్తితుదకు న్సాయుజ్యముం బొందెడిన్. 63

ఉ. ఉన్నది కోరికతీర్థ మొకఁడుత్తరవాహినియౌచుఁ గృష్ణయ
భ్యున్నతిఁ గాంచు టందవుఁ రొద్దిక నేఁడటఁ బైతృకంబుచే
యన్నిలుచుంద దుత్తముని యన్వయమెల్లఁ దరించు నంతమం
దెన్నఁగ ముక్తిలభ్యమగు నెందఱొ మానసులు ముక్తులై రటన్. 64

సీ. అంతనొప్పారు న నంతఫలప్రద, క్షేత్రరాజంబుప విత్రమగుచు
ఉన్నదికృష్ణదా నుత్తరవాహిని, యైనపొందిక నెస మ్మానమొప్ప

అట్టిచోఁ గర్కోటకాహీంద్రసంస్థాపి, తేశ్వరుం డలరు నాగేశ్వరుండు
పార్వతీదుర్గలు భయపార్శ్వములనొప్ప, సంతోషపూరితస్వాంతలగుచు
తే-గీ. సకలవిధములఁ గరిముఖు న్నికరయు నర్చి, పూని పరిశీలనము చేసి పూర్వపండి
తవరులనియున్న ప్రకటన వివరమరయఁ, గలదు నామంబె దక్షిణకాశి యిదని. 65
కం. కదళీవనమున సాంబుఁడు, ముదమొప్పఁ బ్రసన్నుఁడయ్యె ముందుగ దానం
గదళీపురమనుసంజ్ఞ నె, విదితంబై యున్నదది యె వివరింపంగన్. 66
చ. కలదట నాగకుండమనఁ గాఁదగు పేరఁ దటాకరాజ మం
దలరెడిమత్తబంధురసమాశ్రితముల్లత పత్త్రికోటులం
గలువలు నూడ ముచ్చటగఁ గల్మషవారణ మెట్టులున్నఁ ద
జ్జలకణపానమౌషధము సంతతరోగనివారణార్థమై. 67
ఉ. మున్ను వసిష్ఠమౌని తపముం బొనరించి కృతార్థుఁడై నభా
స్వన్నిలయంబదం చెఱింగి పట్టుగ గాధిజుఁ డాడ నిల్చియుం
బన్నగరాజతల్పుని గృపాళునిఁ జేసికొనంగఁ గల్గియుం
దున్నిలిపె న్నమస్తజనదోషముఁ నాశము చేయు వేడుకన్. 68
కం. గోపాలమూర్తి కరుణా, రూపారుఁడు క్షేత్రపాలకుండై యొప్పు
న్దాపున శివవిధి తుండెము, లోపుం బాపాపహరణ ముద్ధతిఁ జేయున్. 69
చ. అటనడుగిడ్డఁ జాలునుమహోఘములెన్ని భవంబులందు ము
న్నెటులఁ బొనర్ప నేర్పడిన వెంతటి పున్నశించు నెల్ల సం
కటములు వాయు ధార్మికుఁడు కాఁగల ఫక్కియదే ఘటిల్లునఁ
చ్చటఁ దగి స్నానదానములు శంకరపూజలు సల్పుచుండినన్. 70
మ. నరుఁడయ్యుత్తరవాహినీ నదిని దా స్నానంబుఁ గావించి భూ
సురులం గవ్యముసంగి తృప్తిపఱుప స్వర్ధాత్ములై వంశజు
ల్తరియింత్రెల్లరటోక్క పర్వమునఁ జేఁ తంబు న్నెమిట్టట్టిదం
చరయం జెప్పను శక్యమే విధికి నిం కా మేటి శేషాహికిన్. 71
కం. ఎవఁడైనఁ బూనికని మహా, శివరాత్రి నటస్వసించి చేతఃప్రీతి
న్భవు నారాధించినఁ దచ్ఛివునం దైక్యంబు నొందుఁ జెందఁడు భవమున్. 72
శా. అంతం గృష్ణమహోదధిం గలియనౌ నాసక్తిఁ గాన్పింపబ
ల్సంతోషంబు వనేగఁ దోనరుగు భాషానాథ శారీశ్వరీ
కాంతుల్దిక్పతులెల్ల నిర్జరులు నింకన్ సర్వమౌనీంద్రులు
న్స్వాంతంబందతి చిత్రమంచుఁ గనుఁగో సాఁగన్ సముద్రుండొగిన్. 73

సీ. రమ్మ రమ్మనువను రాగయుక్తాహ్వాన, ముడుగక చేయుసం దడిని బడియు
ఆర్ఘ్యఁ జేరంబిల్చు హస్తాభినయముగ, రంగత్తరంగ వారములనిపియు
సద్యస్స్వభాగము పాద్యమీనొక్కింత, దూరంబున కేఁదన వారివిడియు
విదితకౌతుకసార బిందుసందోహంబు, లందంబుగాఁ బయి జిందనిడియు
తే-గీ. వారువీరనుచేరనా తీరెఱుఁగక, బోరగిలినను వెనువెంటఁ బొంగుచుండెఁ
డగదె యతనికిఁ గలవారి సొగసుకత్తె, తనువరింపఁ గనింటి చెంతకు నరాఁగ. 74
శా. ఆయుత్సాహపుఁ జేష్టలింపొదవున త్యాహ్లాదముప్పొంగఁగా
నాయంభోనిధి చేయఁగాంచు నెడఁ దా నానందనిర్మగ్నుఁడై
యాయంభోరుహ నాభుఁడిట్లనియెన య్యారోనయీరూపమై
డాయన్వచ్చితిఁ జేర్చికొమ్ము కృపతో డంగోర్కి లీదేఱెడున్. 75
చ. జనములు పాపకర్మములు చాలఁగఁ జేసిన హైన్యమబ్బు వా
రనఘులుగాఁ బొనర్చినను హోదశవారికె సంభవించు నం
చనిన విరించి పల్కులకు నందిననాదగు రూపమిద్ది సాం
బునికరుణన్ఘటిల్లెఁ బని పూనికకి నిబ్బడి యాచు గొబ్బునన్. 76
కం. లోకము పావనమొనరిఁచి, వీఁకం గృతకృత్యయగుదు వేడుకలోనిం
బైకొనఁగవచ్చు కాంతం, జేకొన్నం బర మముదముఁ జెందుదు మనసే. 77
సీ. నిర్జరుల్దుందుభి నినదంబు లొనరింపఁ, గూడి గంధర్వులు పాడుచుండ
అప్సరోంగనలు నృత్యంబులు సల్పంగ వారిదంబులు పూల వానకురియ
ప్రీతిని దిక్పతుల్పెండ్లి పెద్దలు కాఁగఁ, బేరటాండ్రై వారి ప్రియలమరఁగ
వేధయు నర్మానులు వేదముల్సదువంగ, శివహరుల్మంగళాశీస్సులొసఁగ
తే-గీ. సూర్యచంద్రులుఁ దారలు శోభిలంగ, నిర్మలాంతఃకృపాసార నిశ్చలమతి
కీర్తిసంశోభితాకాంతఁ గృష్ణకాంత, స్వీకరించెను సతిగ రత్నాకరుండు. 78
తే-గీ. ఏడకేగనొకమకంబు లెఱుకపడవు, వింతకదధ్వని లేదుర |వంతరైన [పతియు.
ఉభయగాంభీర్యములు నొక్కయుద్దియాయె, లోతెఱుంగున పాతాళలోక
చ. అనుకూలత్వము దీటు గానిఱుపురి ట్లందంగ నేకత్వమే
కనుఁగొనై సరసంపుఁ బల్కువెగ్గైటై కార్యంబవార్యంబుగా
నొనరం జేసికొనంగ నూనుటోకటే యొప్పం బ్రసిద్ధంబుగా
ననువద్దేయిటనేరు పడ్డదిక దా యార్భాటమింకేటికిన్. 80
చ. కనుఁగొని దేవతల్మనులుఁ గామినియాతటినీలలామతో
వననిధిరైక్యముంగనుట వర్ణనచేసియుఁ జేసిస్నానము

ల్మనుజులకేర్పడందగుక్ర మంబునుబూసలు గ్రుచ్చినట్టుగా
ననిరివదిన్మవింశియుట నబ్ధి నిమున్గి నదిన్మనుంగఁగన్. 81

తే.గీ. సర్వమంత్రైనఁదానయోఁ బరశివుండు, ఊరకెపుడైననందుసో యజ్ఞమింక
కాంచియేశినస్వర్గ ముఁ గాంచుమదిని, దలఁచికొన్న నుదాపము ల్తొలఁగుననుచు

ఉ. అట్టిదిసంగమస్థలమ హాత్తడియిట్టిదటంచుఁ జెప్పఁగాఁ
బుట్టినవారిలో నెవరుఁ బూననెరూనరు శక్తిలేమినే
యెట్టిమహాత్ములైనఁదమ కేర్పడనైన కళంకముచ్చట
న్గిట్టునటంచునమ్ముకొని కేవలభక్తినిబోదు రివ్వతోన్. 83

కం. అదియార్పలేనిపాపము, నదిమార్పఁగలేనిసుకృత మారయఁగలదే
యది నేర్పలేనిధర్మం, బదిచేర్పఁగలేనిపదవి యక్లేశా దే! 84

శా. ఆపుణ్యోదకతీరమందలరుఁదా నజ్ఞాతుఁడుత్సాహియై
గోపాలాహ్వయుఁడై మహామహిమతో ఘోరాపదల్వాపుచుం
బ్రాపై భక్తజనాళిఁ బ్రోవఁగనుసం పద్యుక్తులం జేయుచుం
కాపైఁగోరిన దివ్యసౌఖ్యములవీ యన్దీక్షతో నిచ్చటన్. 85

ఆ. అల్లసామినిల్చి నాపట్టునకుఁబేరు, అంచదీవిదాని కద్ధిగొట్టు
లేరుపడియెనన్న నీవింతకథవిన్నఁ, దెలియునెల్ల మిగులఁ దృప్తిగాను. 86

చ. ఒకయతియద్ది నిర్జనము నుత్తమదేవనివాస పాత్రము
న్నకరనదీతటంబునను చుంగనిపొంగిన యంతరంగమం
దకలుష భావమేర్పడఁగ హాయిగనిల్చి ముదంబుతోడసా
త్త్వికతపమాచరించికడ తేఱఁగఁగాలము పుచ్చుచున్నడన్. 87

చ. దినదినమాతఁడానదిని దృప్తిగస్నానముచేసి యాలయం
బునఁదననిత్యకర్మములు పూర్తిగఁదా నొనరించియంతనె
మ్మనమునమంత్రనాయకుని మంత్రగురున్నెలకొల్పి నిష్ఠతోఁ
గనులనుమూసిలోననెడఁ గల్పమహీజము మంత్రరాజమున్. 88

మ. దినమర్ధేపనిగాన తిండునికిసం దేహంబులేదేమియుం
గనవచ్చేనెదిలేమి నెమ్మనమునం గాంతుల్ప్రవర్తిల్ల వా
యనువందన్ఘన నిష్ఠతో జపముని త్యంబెచ్చుగాఁ జేయుచుం
దనమంత్రేశ్వరు నిష్కళంకకృపనొం దంబాత్రుఁడై శోభిలెన్. 89

చ. జలములనాతఁడొక్కయెడ స్నానమొనర్చుచుఁ బ్రక్కవంక నా
క్కలవడినాకసంబునను గాకమొకండు పయోధిఁగృష్ణని

శ్చలముగఁగూడియున్నెడకుఁ జయ్యనఁ బాఱుట కానవచ్చినం
దలఁచెనదొక్క చిత్రమని తానటులెన్నఁడుఁజూచి యుండమిన్. 90

ఉ. అంతనొకింతసేపటికి నంతకుమించిన చిత్రమంచుఁదా
మంతనమందునెంచుగతి మాన్యవిహంగమహంస యాచున
శ్శాంతయువేగఁ గృష్ణయుద ధీశ్వరుఁగూడిన పట్టునుండియే
సంతసమొప్పవెల్వడుట సక్కఁగనయ్యతికిం గనంబడెన్. 91

మ. అనుమానించుచ పూర్వమద్దనుచుఁదా నంతస్సులో నెంచుచుం
గనుఁగొంచుండఁగ నేగ నద్దికడువే గన్మింటిఁబ్రోవన్మనం
బునవాతండడి యెన్నుచుం జెపనిగాఁ బూనంగ నెట్టెట్టొయా
దినమునేరియయునేగ స్నానమునకే తెంచెన్యతీంద్రుండొగిన్. 92

ఉ. నిన్నటియట్టికాకమల నింగినిబోఁగని హీనపక్షియం
చెన్నియదింకనొందనగు నెచ్చదళంగనలేచి యుండబ
ల్వన్నియనొప్పు హంసయయి వచ్చుటకానఁగవచ్చె సంతసం
బెన్నఁగరానియంతగుడు నిట్టులనయ్యతిపల్కె మ్రొక్కుచున్. 93

తే.గీ. పక్షిరాజమనేనొక్క భిక్షుకుఁడను, జపమపేక్షించియిటనుండుఁ జదలనిన్నఁ
గంటినిన్ననుమనముని ల్కడచెదరెను, నీదువృత్తాంత మెఱుఁగస మ్మోదమొదవు.

చ. తెలుపవెనాఁగనాగియనె దివ్యఖగేంద్రము ముందుగాయతీ
కలువమడంగనీకిఁకను ఖంబొనగూడు మహద్దళంగనం
గలిగితికాననన్గనఁగఁ గల్గితిగుత్తిదె సిద్ధులైనవా
రలెకదమమ్ముఁగాంత్రువివ రంబుమదీయ మెఱుంగు తెల్పెదన్. 95

కం. ఏనగుదుగంగఁగాకి, స్నానినియొకఱంకులాడి మజ్జనమునసే
నూనెదవాయసహైన్యము, మానిచియిటఁగృష్ణహంస మాన్యతనొసఁగున్. 96

మ. అలవిప్రాంగన కోడెగాండ్రపటువెం హంబందుఁదా మున్గిత
ట్కలువం జేటమునింగి పాపికొనుటుం దద్దోష మేనందిని
ద్మలతంబొందుదు నీడఁగానవిటకే రాఁబోవవిల్లేర్పడెం
గలిగెన్నేఁటికి నీవుకాంచుటిదివా కర్మంబుసుమ్మీయతీ. 97

ఉ. అందతిదోషముల్తొలఁగు నట్లొనరింతుమ వన్నిమాపయిం
జెందనెఱుఁగుట్లు యోచనము చేసికొనంగమ కించుచుందుమీ
చందముకృష్ణకుండదిది సర్వమహాఘము లాఱ్చఁగావితా
నందదువానిఁగానమును నందఱఁబ్రోచు పవిత్రయయ్యెడే. 98

తే-గీ. ఈప్పురంబునకంటిన యున్నతిఁగని, రత్నమయమయి కాన్పించు రాణఁదనరి
యున్నగోపురములఁజూరఁ గన్నతీరు, మఱవనానొక్కరెన్నిజన్మములకైన 99

మ. అనిభాగీరథితెల్పియేఁగ యతినిత్యాచారముల్నిష్ఠతో
నొనరంజేయుచు నెమ్మనంబుననుని ట్లూహించియుత్సాహియై
యనిమొందానటు సేఁత పున్నెమగు కార్యంబంచు నద్దాతపం
బునకెచ్చై ఫలియించు నంచెడఁ దసం పూర్ణంబుగా నమ్ముచున్. 100

ఉ. కావున వెంట నే వెడలెఁ గాశికి నయ్యతి యోగబల్మిచేఁ
బోవుట కీఘురికాలమునఁ బొందెను దత్పురిఁ గాంచు సంతసం
బావిభవంబు సౌధముల యందము వీథులపొందు చాటునా
నావిధవస్తుసంతతుల నవ్యవిలాసముఁ జూడ్కికింపుగన్. 101

సీ. నాల్గుమోములవాని సల్గనైతురుగాని, భారతిపై ప్రీతి నూరకుంద్రు
గంద్రగొడ్డలివాని మంద్రించెదరుగాని, మిన్నకోలమునెంచి మిన్నకుంద్రు
మూలఁజేరినవాని గేలిఁగూర్తురుగాని, శివమిత్రుఁడనియీర్ష్య జెందకుంద్రు
నీలచేలమువానిఁ దోలియుందురుగాని, హరిసహోదరుఁడన్న పరువుగంద్రు

తే-గీ. విప్రభూపార్యపాదజుల్విహితకర్మ, ధర్మములయందతీతులై తనరుచున్కి
నన్నియున్నట్టి విస్తరి యడఁగియుండు, నన్నసామెత సాత్వికులై వసింత్రు. 102

మ. మెఱుఁగుంబోఁడుల వర్ణనంబులకుమా మిథ్యాప్రలాపంబులే
మెఱుఁగుంబొందికఁ గూఱ్పదేవతలలో నేసాటిలేరొక్కరు
న్నెఱుఁగుందీవియలొక్క స్వర్ణమునని ర్మింపంగనా బొమ్మలో
స్మరబాణంబులొ తళ్కుఁజక్కఁదనము న్సద్గంధమిట్లొప్పనే. 103

ఆ. దీనిఁబోలునట్టి తీర్థంబులేదేడఁ, బుణ్యదములనగ్ర గణ్యయిద్ది
ఇట్టిచోటనుండఁ బట్టియేనీవిట్టి, దిట్టవై తివింత తీవ్రముగనె. 104

కం. మహితామరాలయంబుల మహనీయప్రభనటొప్పు మణిలింగంబు
ల్సహజోత్కర్ష తనొప్పనె యహహాయీ క్షేత్రమహిమ మారయవశమే. 105

కం. అనివర్ణించుచుఁ జనియొక, ఘనఘట్టముఁ జేరి రాత్రిఁ గడపియ చటఁద్రొ
ద్దునననదిమునింగివచ్చెడి, వనితలఁ గనిపట్టిఁదీర వాసముచేయన్. 106

ఉ. భర్తలపాదముల్హృదయ పద్మములందుఁ గలట్టులెన్న నా
గుఱ్ఱులఁ జూడఁజూడఁగన కుంఠితభావముఁ దోఁపఁజేయుచు
ద్వర్తనముల్గలారటకు వచ్చిరివందలవేలలెక్కనో
క్కర్తుకయుంగవంబడదు కాముకయంచతఁ డెన్నుచుండఁగన్. 107

సీ. జారకొప్పననొప్పు చాలపూవులదండ, లాచెంపకీచెంప కాడుచుండ
మిక్కిలిచక్కనౌ చెక్కులబలుగోళ్ల, నొక్కులు నెత్తురు గ్రక్కుచుండ
మురుబుజంబునఁబైట చెఱఁగునీటుగఁద్రిప్పి, పైవసత్తరుతావి వఱలుచుండ
నిదురలేనట్టుల విదితమౌ మొగమునఁ, దళుకుపూతయొరవుఁ దెలుపుచుండ

తే-గీ. గొండినడ్డంబుగాబిందె యుండఁబట్టి, యొండుచేఁద్రిప్పుచును బల్కుచుండినడకఁ
గులుకులొయ్యారములుతీర్చికూర్చికొనుచు, మాటమాటకునగుచొక్క బోటివచ్చె

మ. మగవాఁడన్నను లక్ష్యమాత్రొలఁగునా మార్గంబునందద్దినే
ర్పుగవావుత్తగునట్టు పెట్టిపిలుచు న్బుద్ధిన్మరల్చున్మరే
మగువంగన్ననుబల్కరింపదొకఁట న్మాటాడినంజెంతఁబో
వఁగనాపూరుషుఁగూర్చి పల్కునదియా వాచాలతన్మిన్నయౌ 109

చ. కనెయతిదానిపై ఖరియిఁ కంబరిశీలనమేటి కన్నమై
నొనరినగుఱ్ఱులందెలిసి యూఁకదానిన చూచుచుండనే
మనుకొనునోమనంబునమ హాభయధిక్కృలగంగ మున్గియ
య్యనుననునర్ఘ్యదానమిడి యింటికినేగబు జానబిందెతోన్. 110

చ. యతియును వెంటనేచనిత దాలయముంగనిపట్టి దానిచా
వితమరయంగ నాఁటికల వీథినిటట్టుచరించు చుండెఁద
త్పతియఁటతిండికింటికిని వచ్చియుఁగాఁగనె వేగఁబోయెవాఁ
డితపులఁగొల్చువాఁడగుట నింటనునిల్వనె వీలులేమిచేన్. 111

తే-గీ. మూఁడుజాముల వేళగా మొదలుపెట్టి, యొక్కఁడైనమఱొక్కఁడౌ రెక్కగాను
వన్నెకాండ్రిలుదూరెడి వసతినగయ, దేననైనదొయనిపించు దాని మేను. 112

ఉ. ఒక్కొకవేళఁగొంతతడ వొక్కఁడుసుందని యట్టులైనచో
నిక్కుచునద్దివాకిటను నిల్చుచుఁబోవుచు వచ్చుచుండువా
రక్కఱకైనవారుకనఁ నైనఁదటాలునఁ బల్కరించి పెం
పెక్కనయాస్థలోఁబిలిచి యొంతయుఁగూరిమిఁ జూపిపంపెడున్. 113

తే-గీ. రాత్రిమగఁడేగుదెంచియు నాత్రముగను, అన్నముందినితాఁబడి యున్నశ్రమను
మేనెఱుంగకమంచము పైననొఱగి, నిద్దురింపంగనపుడునా ముద్దియయును. 114

ఉ. వేఱొకమంచమందుఁదగు వీలుగశయ్య నమర్చియుంచియు
న్నామ్రపతింబరామరిక మానకచేయుచునుండి యొక్కఁటం
జేరునుభర్తచెంతకును జిత్తమురంజిలునట్టు లాతని
గూరిమిమీఱఁగౌగిటను గ్రుచ్చిసుఖింపఁగఁ జేయుచుండెడున్. 115

శా. ఆమాత్రంబున కాలిమెచ్చికొనియ త్యానందనిర్మగ్నుఁడై
భామారత్నమనంగనద్దియనిసం భావించి వర్ణింపఁద
త్సామర్థ్యంబెఱుఁ గంగనైనదగుటం జక్కంగనిద్రింపనో
నామార్గంబుఘటించి తావిటునిమో హంబిచ్చతోఁ దీర్చెడిన్. 116

ఆ. వచ్చువిటులు తెచ్చు వాసనద్రవ్యాదు, లింటికేగుదేరఁ గొంటెనంచు
మగనితోడఁజెప్పి తగుధనముంగొని, యిచ్చఁగూర్చువాని కిచ్చునద్ది. 117

కం. ఒకనాఁటిచర్యచిత్రము, సకలముయతి కాంచియిట్టి సతియే వేశ్యా
ప్రకరంబందునుదాసీ, నికరంబందైననున్నె నిరుపమకదరా. 118

తే.గీ. ఇంతపాపమొనర్చెడి యింతిచేయు, స్నానమునగంగ కాపాట్లు సంభవించు
టబ్బురంబేమియనుచునాయతివరేణ్యు, డుదయమునగానుపించెనయ్యువిదపతికి.

ఉ. మేనొకదండమట్లులను మేదినిపైఁబడవైచి సాగిలం
గానలగేస్తుబత్తికిము ఖంబుగలేనగవొప్పదీవన
ల్వానికొసంగిపల్కెఁయతి వందనమిట్టిది భిక్షుకర్థమోఁ
గానభవన్నివాసమునఁ గాంతకుఁదెల్పి కడంగుమంచొగిన్. 120

మ. అనుమానించెనతండు పూర్వమునఁదా నయ్యత్నమందుండమి
న్ఘనుఁడట్లన్న ఫుడూరకుంట కోఅయే కాదించునన్నెంచుటం
దనసారీశుణియొప్పి కొన్నఁబనిసం ధానంబు కానేర్చునం
చనికొంచింటికిఁ బోయి వేతెలిపెభా ర్యంగాంచి యద్దంతయున్. 121

చ. తనస్థితులే మెఱుంగమిని దైవవశంబునవచ్చెఁ గానియూ
రమదనచేభుజించుటకు రాఁగలపెద్దలె యుండరంచువ
మ్మనదదిగాననల్లపని ముఖ్యమటంచది శిష్టులందుఁజే
ర్చునుచుఁ బర్వపొందుటకుఁ జొక్కమటంచును సమ్మతించియున్. 122

ఉ. అల్లప్రయత్నమందెతన యాప్తులకెల్లరకిష్ట భక్ష్యము
ల్కొల్లగఁగూర్చఁగావసతి కూడెడినంచెదఁబొంగి భర్తతో
నల్లనఁజెప్పివస్తుతతి యంతయుఁదెమ్మన నాతఁడట్టులే
మెల్లనముందుగాయతిని మీఁదటవస్తువులింటఁ జేరిచెన్. 123

కం. గంగాస్నానముతాఁజే, యంగాయతియేగరిత యనుగతయైయా
పాంగుచుఁ బ్రకటించెమదన, కుంగలిగినపదవిసతుల కుంగుతుకమునన్. 124

సీ. ఆమాటవినఁగనే యయ్యయొయ్యిఁడెట్టి, యతివీనికట్టిట్టి గతిఘటించె
అశ్రమంబేల యిట్లాశ్రయించినఁదీఱు, సాశ్రమలీశ్రమ లనుకొనియెనో

బిడ్డలులేనియీ దొడ్డయిల్లాలికిఁ, బుత్రభిక్షమొసంగఁ బూనుకొనెనో
సతికింకనైన క్యాను సంధానమార్గంబు, నుపదేశమొసరింపఁ గృపగనియెనో

తే-గీ. కాకయుండిననిట్టిలోకప్రసిద్ధ, యింటికెట్లేగుదీనిచే నెట్లుకుడుచు?
మరలమనయిండులకు రాక మానఁడేమొ, ముందెమగవారికెఱిఁగింప ముఖ్యమనుచు.

తే-గీ. నిన్నఁదమ్ముఁనుగన్నంత కన్నమిన్న, తిన్ననగఁజూచికతివల ద్వైన్నికగను
అన్నియొఱిఁగియు నెఱుఁగన ట్లున్నయతఁడు, విన్నవోవక చెన్నందు సన్ననుండె.

కం. అదిముందువోవయతియా, నదిలోఁదననిష్ఠలెల్ల నడపికొనంగా
మొదలిడిరిపాపమాతం, డేదియొఱుఁగనిక్రొత్తవాఁడొ యేమోయనుచున్. 127

చ. ఎవరెటులేమిపల్కినస హించివహించిన నిష్ఠనెమ్మదిం
దవిలినదాట మెల్లనగ దారిఁగనుంగొని వారియింటికిం
బ్రవిమలతోయకుంభముక రంబునశోభిలఁ జేరువంతలో
నువిదసమస్తభక్ష్యములు నుత్సుకతంబొనరించి యుంచుడున్. 128

మ. మగవాఁడొంతయు భక్తిస్నానజపహోమంబుల్నివర్తించియు
న్నిగమంబుం బఠియించికొంచుఁదనసాన్నిధ్యంబెవంగోరుచుం
దగుపీఠంబమరించి పూజకగుస ద్ద్రవ్యంబులంగూర్చియుం
చఁగద్దానన్యతిసేరి పూజలుగొనె న్సంతుష్టులంజేయుచున్. 129

కం. మించినవేడుకతోవ, డ్డించెన్భక్ష్యములు తావ డిన్నతిపతికా
వించెనుహస్తోదకమిఁ, గాంచుప్రయత్నంబుదానిఁ గనియాతియిటనెన్. 130

తే-గీ. ఓయినాసరసనుగూరు చుండునీదు, వనితహస్తోదకంబీయ వలెననఁగనె
కొత్తయనిపించెఁబలికదిచిత్తములరి, నిలిచెసిద్ధంబుగాసతి పలికెనుయతి. 131

మ. అనఘత్వంబిపుడీవు పొందితనినీ హస్తోదకంబందెద
న్జననీనీవు యథేచ్ఛనుండనయిన స్నానంబుభాగీరథీ
వనమధ్యంబున నింకఁజేయననుమీ వాంఛింతునీచేతినీ
రనుమానించిన భిక్షునొల్లనెదినీ యాంతర్యమూహింపుమా. 132

చ. అనియతియన్నభర్తకది యచ్చెరువయ్యెను భార్యచర్యయే
మనవలెమిన్నువ్రక్కలయి యద్ది శిరంబునఁ గూలినట్టులై
కనఁగననాల్కయెండెవడఁ కంఁదొడంగెను గాళులేదియొ
ట్లనుటుచితంబొయెన్నమది యన్నదిసున్నయినిల్చె బొమ్మయై. 133

ఉ. ఆయతిపల్కెడిన్మరల నమ్మరొగంగకు నీకతమ్మునం
బాయనిదుఃఖమేటికిడఁ బాల్పడెదమ్మ యథేచ్ఛనుండుపో

నీయఘమీవెకందుమది నిల్కడచిక్కనట్టి చేష్టలం
జేయకుమీశ్వరుండితఁడె చేర్చెడినీకు సమస్తసౌఖ్యముల్. 134

మ. అనుమానంబది యేలయేమనఁగలే నట్లుందువూహింపనేఁ
జనెదన్నెమ్మనిలేవఁబోఁబతియనె న్స్వామీమహాత్మా యిఁక
న్వినితిన్నేను బహిష్కరింపకెటుల న్విశ్వాసముంతున్యథే
చ్ఛనెతానుండఁగనిండి దిల్లువిడువ న్కాసింతునంచీడిచెన్. 135

మ. ఇఁగ నేమున్నది యున్నప్రాణముసహా యేమయ్యెనో పీనుఁగై
పోగిలెన్మూర్ఛిలెఁ గొంతసేపటికిఁ దీర్పం జెందుజ్ఞానంబుచి
క్కఁగ నారోతపనుల్త్యజింతునని యు న్గంగానదీస్నానము
న్భగభర్తజ్ఞతఁగూడి చేయుదునెనెం బుణ్యాత్ముఁడైయున్న నే 136

ఉ. అంతటనయ్యతీంద్రుఁడల హంసవచించిన దాదిగాఁగ బ
ల్వింతలిటాంద్రువల్కెదన విన్నదియంతముగాఁగ సర్వము
న్సంతసచేసి చెప్పవిని శంకిఁకఁబట్టఁగరానిదౌడున
త్యంతధృషత్వమేర్పడియెఁ దత్సతికయ్యతినమ్మ నంతగన్. 137

తే-గీ. ఐనయతియింక దానియాస్యంబుఁ గాంచి, పలుకుతప్పిననీతల పగులుననియె
భక్తితో యతిపతులకు వరుసమ్రొక్కి, గట్టిబాసలహాస్తోదకము దోసంగె. 138

ఉ. ఆతనిసత్కృపామతికి నయ్యుపకారమతీత నిష్ఠతోఁ
జేతకుభర్తమ్రొక్కిపరి శీలనతోనిఁక నుందునంచనెం
బ్రీతినదెల్లగంగకని ప్రేమబయల్వడపంగనెంచియ
ద్ధాతఁడువో విమానమొకఁ డంపెను వారలయింటి చెంతకున్. 139

సీ. పటుసువర్ణముతోడ బహురత్నములతోడ, మీఱినకాంతిని మెఱయునటయు
ప్రక్కలంబైదగు పటిమాన్వితానేక, పక్షుధ్వజంబుల వఱలునదియు
ఆటపాటలనొప్పు నచ్చరల్గంధర్వు, లతిశయించిబయల నలరునదియు
వలగొనిదేవయోషలుదండపాణులై, పలుపరాకులుదెల్పఁ బరగునదియు

తే-గీ. భానుమండలమదెడిగ్గఁ బడెడిననుచు, భూమినెల్లరుఁగన్గొనఁ బూనునదియు
నూరివారందఱచ్చెరువొందునదియు, నగువిమానంబుపైనుండి యచటవ్రాలె.

కం. అదిగంగాకృతమనుచును, విదితంబయ్యెడినిగాన విప్రాలభక్తి
న్మొదలిడియెదుటఁగలల్లే, యెదనమ్ముదయతినుతించె నీశ్వరిగంగన్. 141

శా. శ్రీకంఠేశజటావిలాసినిమరుత్సేవ్యావియద్గామినీ
రాకాసోమసమాన సౌమ్యవదనా రాజీవపత్త్రేక్షణా

నీకారుణ్యవిహీన సౌఖ్యములనీ నేమైనదాఁ గాదెలో
కైకస్తవ్యచిదాకృతీభగవతీ గంగాంబ భాగీరథీ. 142

శా. శ్రీరంజిల్లఁగ దేవదేవుశిరమే సింహాసనంబౌటఁద
ద్వీరాగ్రేసరుకన్నమేటివనఁగా వేద్యంబదేయాఁగదా
పారంబింతటిదున్న నైజముగునీ సత్వావ్యత్వతన్భక్తులం
గారుణ్యంబునఁ బ్రోచుచుండెదుసదా గంగాంబ భాగీరథీ. 143

శా. శ్రీవిష్ణ్వంఘ్రిపయోరుహ ప్రభవభాషేశాంగభూసోదరీ
దీవిస్తీర్ణముదేహశోభగతిదే దివ్యప్రభస్రంజిలు
న్దేవీయేడవసింతో కాంచెదవుసంస్థదేహంబులేకంతయుం
గావన్నన్నెటుచూచి తన్మయిపుడో గంగాంబ భాగీరథీ. 144

తే-గీ. అనినుతించిసురాహూతుఁ డగుచునెక్కె, యతివిమానంబుమదిలోన ననికొని
యంచదీవినిగనవలె నంచుఁగాన, దానికాపేరువచ్చెన తండటడిగ్గె. [యెను.

కం. యతిఘనతవిదితమయ్యెను, సతిబహుబుద్ధిమతియైయు జతగాంద్రవిడెం
బతిమతికనుగతయయ్యెను, గతినొందెందుదకునాపె గంగాంబకృపన్. 146

చ. తనకుణతీతపుణ్యవర దాయినియం చెఱుఁగంగనాటచే
తనుయతియాస్థఁగోరికొని తాదిగెఁగృష్ణపయోధి సంగమిం
చినయలయంచదీవినటఁ జేసెనుస్నానముఁ గృష్ణనెంతయో
వినయముతోనుతించితగు వేడ్కవిమానమునెక్కి యేగుడున్. 147

కం. కైలాసముకాన్పించెం, గాలాంతకదర్శనంబుఁ గావించెనుదాఁ
జాలఁగనతనినుతించెను, ఫాలాక్షసమానవైభవంబుంగాంచెన్. 148

కం. ఇదికృష్ణామాహాత్మ్యము, మొదలిడితుదవఱకుఁజదువ ముజ్జగములలో
సదమలకీర్తివహింపఁగ, నొదవెడిసంపదలుకలుగు నుత్తమగతియున్. 149

ర థ బ ం ధ క ం ద ము.

శ్రీదాకృష్ణాస్తోత్రి, ష్టాదాహకదివ్యనవ్య శమదానిత్యా
మోదితభక్తాజ్ఞానా, ష్లోదమయానిఖిలమహిత మానీమనమే. 150

(ఇదితొమ్మిదిగదుల చౌకపు రథమున నిముడును. ఇందు 'శ్రీకృష్ణానది మహిమ
మే' అనినడిమిబారున గాన్పించును.)

బహువిధపద పద్యానేకసహస్ర
గర్భితాద్భుత సీసరాజేంద్రము.

ధరధరత్వరగాను దటీఁగనితగుమయ్యా, కొఱఁతలువాపఁగ వరములిమ్మి
గురువరగుటిగాను గుఱుతుననిలుమయ్యా, యరులనుమాపఁగ మఱుఁగునిమ్మి
స్మరహరసరిగాను జరణములిడుమయ్యా, కరములుచాపఁగ శరణమిమ్మి
సురవరచోరఁగాను సురభినోసఁగుమయ్యా, కరుణనుజూపఁగ సురుచినిమ్మి
చంద్రసూర్యాగ్నిలోచన సమరభీమ, సాంద్ర కారుణ్యభూషణ శమితకామ
అంద్రుసర్వేశ్వరాయని యమితనామ, కంద్రుదేవాళినింగన కముగసోమ.

ఇందలిసమచిత్ర పదములు.

త్వరగాతగుమా, కొఱఁతలువాపఁగ, గుటిగానిలుమా, అరులనుమాపఁగ.
త్వరగాతగుమా, వరములనిమ్మా, గుటిగానిలుమా, మఱుఁగుననిమ్మా.
తటీఁగనితగుమా, త్వరగాధరధర, గుఱుతుననిలుమా, గుటిగాగురువర.
తటీఁగనితగుమా. ధరధరత్వరగా, గుఱుతుననిలుమా, గురువరగుటిగా.
తటీఁగనితగుమా, కొఱఁతలువాపఁగ, గుఱుతుననిలుమా, అరులనుమాపఁగ.
తటీఁగనితగుమా, వరములనిమ్మా, గుఱుతుననిలుమా, మఱుఁగుననిమ్మా.
తటీఁగనిధరధర, త్వరగాఁదగుమా, గుఱుతునగురువర, గుటిగానిలుమా.
తటీఁగనిత్వరగా, ధరధరతగుమా, గుఱుతునగుటిగా, గురువరనిలుమా.
కొఱఁతలువాపవె, ధరధరత్వరగా, అరులనుమాపవె, గురువరగుటిగా.
కొఱఁతలువాపవె, త్వరగాధరధర, అరులనుమాపవె, గుటిగాగురువర.
కొఱఁతలువాపఁగఁ, ద్వరగాఁదగుమా, అరులనుమాపఁగ, గుటిగానిలుమా.
కొఱఁతలువాపఁగ, ధరధరతగుమా, అరులనుమాపఁగ, గురువరనిలుమా.
కొఱఁతలువాపఁగఁ, దటీఁగనితగుమా, అరులనుమాపఁగ, గుఱుతుననిలుమా.
కొఱఁతలువాపఁగ, వరమీఁదగుమా, అరులనుమాపఁగ, మఱుఁగీనిలుమా.
ఇట్లుశతాధికసంఖ్యగా నేఱనగును. అన్నియువింతరీతులఁ బాడనగును.

ఇందలి చంపకమాల.

వరములనిమ్మయాకొఱఁత వాపఁగ నేత్వరగంధరాధరా
మఱుఁగుననిమ్మయాయరుల మాపఁగ నేగుటిగా గురూత్తమా
శరణమునిమ్మయాకరము చాపఁగ నేసరిగా స్మరాపహా
సురుచిననిమ్మయాకరుణఁ జూపఁగ నేచోరఁగా సురాధిపా
ఇదియే యెనిమిది చంపకమాలలగును.

ఇందలి కందములు.

1. ధరధరతటీఁగనితగుమయ, వరములనిమ్మిత్వరగాను బాపఁగఁగొఱఁతల్
గురువరగుఱుతుననిలుమయ, మఱుఁగుననిమ్మిగుటిగాను మాపఁగనరులన్.
2. స్మరహరచరణములిడుమయ, శరణమునిమ్మిసరిగాను జాపఁగఁగరముల్
సురవరసురభినోసఁగుమయ, సురుచిననిమ్మిచోరఁగాను జూపఁగఁగరుణన్.
3. ధరధరకొఱఁతలువాపఁగఁ, ద్వరగానొవరములీయఁ దటీఁగనితగుమా
గురువరయరులనుమాపఁగ, గుటిగానొమఱుఁగునీయ గుఱుతుననిలుమా.
4. స్మరహరకరములుచాపఁగ, సరిగానొశరణమీయఁ జరణములిడుమా
సురవరకరుణనుజూపఁగఁ, జోరఁగానొసురుచినీయ సురభినోసఁగుమా.
5. త్వరగానువరములిమ్మా, ధరధరపాపఁగఁగొఱఁతలు తటీఁగనితగుమా
గుటిగానుమఱుఁగునిమ్మా, గురువరమాపఁగనరులను గుఱుతుననిలుమా
6. సరిగానుశరణమిమ్మా, స్మరహరచాపఁగఁగరములు చరణములిడుమా
చోరగానుసురుచినిమ్మా, సురవరచూపఁగగరుణను సురభినోసఁగుమా.
7. కొఱఁతలువాపఁగధరధర, త్వరగానేవరములిమ్మి తటీఁగనితగుమీ
అరులనుమాపఁగగురువర, గుటిగానేమఱుఁగునిమ్మి గుఱుతుననిలుమీ.
8. కరములుచాపఁగస్మరహర, సరిగానేశరణమిమ్మి చరణములిడుమీ
కరుణనుజూపఁగసురవర, చోరఁగానేసురుచినిమ్మి సురభినోసఁగుమీ.
9. కొఱఁతలువాపఁగఁద్వరగా, ధరధరయిమ్మీవరములు తటీఁగనితగుమీ
అరులనుమాపఁగగుటిగా, 'గురువరయిమ్మీమఱుఁగును గుఱుతుననిలుమీ.
10. కరములుచాపఁగసరిగా, స్మరహరయిమ్మీశరణము చరణములిడుమీ
కరుణనుజూపఁగఁజోరఁగా, సురవరయిమ్మీసురుచిని సురభినోసఁగుమీ.
11. వరములనిమ్మీకొఱఁతలు, త్వరగాఁబాపఁగధరధర తటీఁగనితగుమీ
మఱుఁగుననిమ్మీయరులను, గుటిగామాపఁగగురువర గుఱుతుననిలుమీ.
12. శరణమునిమ్మీకరములు, సరిగాఁజాపఁగస్మరహర చరణములిడుమీ
సురుచిననిమ్మీకరుణను, జోరఁగాఁజూపఁగసురవర సురభినోసఁగుమీ.
13. వరములనిమ్మీపాపఁగఁ, ద్వరగాఁగొఱఁతలుధరధర తటీఁగనితగుమా
మఱుఁగుననిమ్మీమాపఁగ, గుటిగానరులనుగురువర గుఱుతుననిలుమా.
14. శరణమునిమ్మీచాపఁగ, సరిగాఁగరములుస్మరహర చరణములిడుమా
సురుచిననిమ్మీచూపఁగఁ, జోరఁగాఁగరుణనుసురవర సురభినోసఁగుమా.

15. త్వరగాఁ దఱిఁగనితగుమయ, వరములనిమ్మిధరధర పాపఁగఁగొఱఁతల్
గుఱిగాగుఱుతుననిలుమయ, మఱుఁగుననిమ్మిగురువర మాపఁగనరులన్.
16. సరిగాఁజరణములిడుమయ, శరణమునిమ్మిస్మరహర చాపఁగఁగరముల్
చొరఁగాసురభినొసఁగుమయ, సురుచినినిమ్మిసురవర చూపఁగఁగరుణన్.
17. తఱిఁగనితగుమయత్వరగా, వరములనిమ్మిధరధర పాపఁగఁగొఱఁతల్
గుఱుతుననిలుమయగుఱిగా, మఱుఁగుననిమ్మిగురువర మాపఁగనరులన్.
18. చరణములిడుమయసరిగా, శరణమునిమ్మిస్మరహర చాపఁగఁగరముల్
సురభినొసఁగుమయచొరఁగా, సురుచినినిమ్మిసురవర చూపఁగఁగరుణన్.
19. తఱిఁగనితగుమయధరధర, వరములనిమ్మిత్వరగను బాపఁగఁగొఱఁతల్
గుఱుతుననిలుమయగురువర, మఱుఁగుననిమ్మిగుఱిగను మాపఁగనరులన్.
20. చరణములిడుమయస్మరహర, శరణమునిమ్మిసరిగను జాపఁగఁగరముల్
సురభినొసఁగుమయసురవర, సురుచినినిమ్మిచొరఁగను జూపఁగగరుణన్.

ఈపదిజోడులు నెనిమిదివందలు కందములగును ఇంకఁ గొన్నివందలు ప్రస్తరింపనగు.

ఇందలి ఆటవెలదులు.

1. ధరధరత్వరగానె తఱిఁగనితగుమయ్య, కొఱఁతఁబాపఁగాను వరములిమ్మి
గురువరగుఱిగానె గుఱుతుననిలుమయ్య, అరులమాపఁగాను మఱుఁగునిమ్మి.
2. స్మరహరసరిగానె చరణములిడుమయ్య, కరముఁజాపఁగాను శరణమిమ్మి
సురవరచొరఁగానె సురభినొసఁగుమయ్య, కరుణఁజూపఁగాను సురుచినిమ్మి.
3. ధరధరత్వరగానె తఱిఁగనితగుమయ్య, పాపఁగానుగొఱఁత వరములిమ్మి
గురువరగుఱిగానె గుఱుతుననిలుమయ్య, మాపఁగానరుల మఱుఁగునిమ్మి.
4. స్మరహరసరిగానె చరణములిడుమయ్య, చాపఁగానుగరము శరణమిమ్మి
సురవరచొరఁగానె సురభినొసఁగుమయ్య, చూపఁగానుగరుణ సురుచినిమ్మి.
5. ధరధరత్వరగానె తఱిఁగనితగుమయ్య, వరములిమ్మికొఱఁత వాపఁగాను
గురువరగుఱిగానె గుఱుతుననిలుమయ్య, మఱుఁగునిమ్మియరుల మాపఁగాను.
6. స్మరహరసరిగానె చరణములిడుమయ్య, శరణమిమ్మికరముఁ జాపఁగాను
సురవరచొరఁగానె సురభినొసఁగుమయ్య, సురుచినిమ్మికరుణఁ జూపఁగాను.
7. తఱిఁగనితగుమయ్య ధరధరత్వరగను, వరములిమ్మికొఱఁత వాపఁగాను
గుఱుతుననిలుమయ్య గురువరగుఱిగను, మఱుఁగునిమ్మియరుల మాపఁగాను.
8. చరణములిడుమయ్య స్మరహరసరిగను, శరణమిమ్మికరముఁ జాపఁగాను
సురభినొసఁగుమయ్య సురవరచొరఁగను, సురుచినిమ్మికరుణఁ జూపఁగాను.

9. తఱిఁగనితగుమయ్య త్వరగనుధరధర, వరములిమ్మికొఱఁత వాపఁగాను
గుఱుతుననిలుమయ్య గుఱిగనుగురువర, మఱుఁగునిమ్మియరుల మాపఁగాను.
10. చరణములిడుమయ్య సరిగనుస్మరహర, శరణమిమ్మికరముఁ జాపఁగాను
సురభినొసఁగుమయ్య చొరగనుసురవర, సురుచినిమ్మికరుణఁ జూపఁగాను.

ఈఱైదుజోడులును గందములవలెనె నాల్గువందలగును
అమరింపఁగలవీలుకొలఁది నింకిన్నియయిన నేర్పడునట్లు కానవచ్చును.

ఇందలి తేటగీతులు.

1. కొఱఁతవాపఁగధరధర వరములిమ్మి, అరులమాపఁగగురువర మఱుఁగునిమ్మి
కరముఁజాపఁగస్మరహర శరణమిమ్మి, కరుణఁజూపఁగసురవర సురుచినిమ్మి.
2. కొఱఁతవాపఁగఁద్వరగను వరములిమ్మి, అరులమాపఁగగుఱిగను మఱుఁగునిమ్మి
కరముఁజాపఁగసరిగను శరణమిమ్మి, కరుణఁజూపఁగఁజొరఁగను సురుచినిమ్మి.
3. వరములిమ్మయ్యధరధర పాపఁగొఱఁత, మఱుఁగునిమ్మయ్యగురువర మాపనరుల
శరణమిమ్మయ్యస్మరహర చాపఁగరము, సురుచినిమ్మయ్యసురవర చూపఁగరుణ.
4. వరములిమ్మయ్యత్వరగను బాపఁగొఱఁత, మఱుఁగునిమ్మయ్యగుఱిగను మాపనరుల
శరణమిమ్మయ్యసరిగను జాపఁగరము, సురుచినిమ్మయ్యచొరఁగను జూపఁగరుణ.
5. వరములిమ్మయ్యకొఱఁతలు వాపఁగాను, మఱుఁగునిమ్మయ్యయరులనుమాపఁగాను.
శరణమిమ్మయ్యకరములు చాపఁగాను, సురుచినిమ్మయ్యకరుణను జూపఁగాను.
6. పాపఁగొఱఁతలుధరధర వరములిమ్మి, మాపనరులనుగురువర మఱుఁగునిమ్మి
చాపఁగరములు స్మరహర శరణమిమ్మి, చూపఁగరుణనుసురవర సురుచినిమ్మి.
7. పాపఁగొఱఁతలుత్వరగను వరములిమ్మి, మాపనరులనుగుఱిగను మఱుఁగునిమ్మి.
చాపఁగరములుసరిగను శరణమిమ్మి, చూపఁగరుణనుజొరఁగను సురుచినిమ్మి.
8. పాపఁగాఁగొఱఁతలనిమ్మి వరములయ్య, మాపఁగానరులనునిమ్మి మఱుఁగునయ్య
చాపఁగాఁగరములనిమ్మి శరణమయ్య, చూపఁగాఁగరుణనునిమ్మి సురుచినయ్య.

ఇవిచంపకమాలల లెక్కనయినను ఎనిమిదెనుమ్నుదు లఱువదినాలుగగునుగదా.

ఇంకనిందలి ద్విపదలు (ఇవిపలు తెగలపాటలగుఁగదా.)

1. ధరధరత్వరగాను తఱిఁగనితగుమ, గురువరగుఱిగాను గుఱుతుననిలుమ.
2. స్మరహరసరిగాను జరణములిడుమ, సురవరచొరఁగాను సురభినొసఁగుమ.
3. త్వరగాను ధరధర తఱిఁగనితగుమ, గుఱిగానుగురువర గుఱుతుననిలుమ.
4. సరిగానుస్మరహర, చరణములిడుమ, చొరఁగానుసురవర సురభినొసఁగుమ.
5. తఱిఁగనితగుమయ్య ధరధరత్వరగ, గుఱుతుననిలుమయ్య గురువరగుఱిగ.

6. చరణములిడుమయ్యా స్మరహారసరిగ, సురభినొసఁగుమయ్యా సురవరచోరగ.
7. పాపఁగఁగొఱఁతలు వరములనిమ్మి, మాపఁగనరులను మఱుఁగునునిమ్మి.
8. చాపఁగఁగరములు శరణమునిమ్మి, చూపఁగఁగరుణను సురుచిని నిమ్మి.
9. వరములనిమ్మయ్యా పాపఁగఁగొఱత, మఱుఁగునునిమ్మయ్యా మాపఁగనరుల.
10. శరణమునిమ్మయ్యా చాపఁగఁగరము, సురుచినినిమ్మయ్యా చూపఁగఁగరుణ.

ఇందలి లాలి పాట.

చంద్రసూర్యాగ్నిలో, చనసమరభీమ। సాంద్రకారుణ్యభూ, మణశమితకామ
అంద్రుసర్వేశ్వరా, యనియమితనామ। కంద్రుదేవాళినిం, గనకముగసోమ లాలి
పై ద్విపదలజోళ్లు దీనికింజరణములుఁగ సయితమగును.

ఇంకనిందలి 1. హయప్రచార రగడ.

కొఱఁతవాప వరములిమ్ము, అరులమాప మఱుఁగునిమ్ము
కరముఁజాప శరణమిమ్ము, కరుణఁజూప సురుచినిమ్ము.

2. తురగవల్గన రగడ.

వరములిమ్మిపాపఁగొఱఁత మఱుఁగునిమ్మిమాపనరుల
శరణమిమ్మిచాపఁగరము సురుచినిమ్మిచూపఁగరుణ.

3. విజయమంగళ రగడ.

ధరధరత్వరఁదఱఁగనితగు, వరములీయఁగొఱఁతవాప
గురువరగుఱిగుఱుతునవిలు, మఱుగునీయనరులమాప
స్మరహారసరిచరణములిడు, శరణమీయఁగరముఁజాప
సురవరచోరసురభినొసఁగు, సురుచినీయఁగరుణఁజూప.

4. ద్విరదగతి రగడ.

ధరధరాత్వరగాను, తఱఁగనియుఁదగుమయ్యా గురువరగుఱిగాను, గుఱుతునను నిలుమయ్యా
స్మరహారాసరిగాను, జరణములనిడుమయ్యా సురవరాచోరఁగాను,సురభినినొసఁగుమయ్యా.

5. విజయభద్ర రగడ.

ధరధరాత్వరగాను దఱఁగనియుదగుమయ్యా గురువరాగుఱిగాను గుఱుతునను నిలుమయ్యా
స్మరహారాసరిగాను జరణమువిడుమయ్యా సురవరాచోరఁగాను సురభినినొసఁగుమయ్యా.

6. మధురగతి రగడ.

ధరధరత్వరగాఁ, దఱఁగనితగుమా, గురువరగుఱిగా, గుఱుతునవిలుమా
స్మరహారసరిగాఁ జరణములిడుమా, సురవరచోరఁగా, సురుచినొసఁగుమా,

7. హరిగతి రగడ.

కొఱఁతలువాపఁగ వరములనిమ్మా అరులనుమాపఁగ మఱుఁగునునిమ్మా
కరములచాపఁగ శరణమునిమ్మా కరుణనుజూపఁగ సురుచినినిమ్మా.

8. హరిణగతి రగడ.

ధరధరత్వరగఁ దఱఁగనితగుమ, గురువరగుఱిగ, గుఱుతునవిలుమ
స్మరహారసరిగఁ, జరణములిడుమ, సురవరచోరఁగ, సురుచినొసఁగుమ.

9. వృషభగతి రగడ.

కొఱఁతలువాప వరములనిమ్ము అరులనుమాప మఱుఁగునునిమ్ము
కరములుచాప శరణమునిమ్ము కరుణనుజూప సురుచినినిమ్ము.

ఇంకనిందలి సీసములకు మాదిరికై మొదటి పాదము.

1. త్వరగానుధరధర తఱఁగనితగుమయ్యా, కొఱఁతలువాపఁగ వరములిమ్మి
2. ధరధరతఱఁగని త్వరగానుదగుమయ్యా, కొఱఁతలువాపఁగ వరములిమ్మి.
3. త్వరగానుదఱఁగని ధరధరతగుమయ్యా, కొఱతలువాపఁగ వరములిమ్మి.
4. తఱఁగనిధరధర త్వరగానుదగుమయ్యా, కొఱఁతలువాపఁగ వరములిమ్మి.
5. తఱఁగనిత్వరగాను ధరధరతగుమయ్యా, కొఱఁతలువాపఁగ వరములిమ్మి.
6. తఱఁగనితగుమయ్యా ధరధరత్వరగాను, కొఱఁతలువాపఁగ వరములిమ్మి.
7. తఱఁగనితగుమయ్యా త్వరగానుధరధర, కొఱఁతలువాపఁగ వరములిమ్మి
8. ధరధరత్వరగాను దఱఁగనితగుమయ్యా, పాపఁగఁగొఱఁతలు వరములిమ్మి.
9. ధరధరత్వరగాను దఱఁగనితగుమయ్యా, వరములనిమ్మయ్యా కొఱఁతవాప.
10. ధరధరత్వరగాను దఱఁగనితగుమయ్యా, వరములనిమ్మయ్యా పాపఁగొఱత.
11. కొఱఁతలువాపఁగ వరములనిమ్మయ్యా, తఱఁగనితగుమయ్యా ధరధరత్వర.
12. పాపఁగఁగొఱఁతలు వరములనిమ్మయ్యా, తఱఁగనితగుమయ్యా ధరధరత్వర.
13. వరములనిమ్మయ్యా కొఱఁతలువాపఁగ, దఱఁగనితగుమయ్యా ధరధరత్వర,
14. వరములనిమ్మయ్యా పాపఁగఁగొఱఁతలు, తఱఁగనితగుమయ్యా ధరధరత్వర.
15. వరములనిమ్మయ్యా పాపఁగఁగొఱఁతలు, తఱఁగనితగుమయ్యా త్వరధరధర.

(ప్రస్తరించిన కొలఁదినిరగడలు వేలును సీసములు వందలును బయల్వెడలును.)

కందము.

శ్రీదక్షిణాస్యకరుణా, సాదితకవితావిలాసి చతురతవాసిరె
శార్దూలపురుషోత్తముఁ, డాదటఁగృష్ణకథ నాలుగాశ్వాసములన్.

శ్రీమేధాదక్షిణామూర్తీశ్వరార్పణమస్తు.

శుద్ధపత్రిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	17	మోదుక	మోదక
3	9	త్యైకా	త్యైకా
8	24	సుకర	సుకృత
10	13	రూవ	రూప
19	7	పృథ్వీ	పృథ్వీ
21	14	యొచ్చఁగు	యొప్పఁగు
30	29	ఘృష్ట	ఘుష్ట
32	6	జూటు	జాటు
,,	14	భేద	ఛేద
37	8	శ్వాలకు	శ్యాలకు
,,	12	యొప్పుడు	యెప్పుడు
40	2	దేవతు	దేవత
44	14	రథ	కథ
45	14	రింవ	రింప
46	23	జీవి	జీవ
47	20	తేలద	తేలిద
,,	21	మారద	మారిద
,,	,,	మారుతు	మాఱుతు
51	4	ధమల్	ధమల్
52	30	సాంగ	షాంగ
56	27	వేణాజ్	వేణిజ్
59	22	కాంత	సంత
63	5	దఁట్టి	దఁబట్టి
64	13	కర్ఘ	కర్థ
66	,,	తీంద్రుడు	తీంద్రుడు

కృష్ణాజిల్లా మఛిలీపట్టణమునందు

నాదెళ్ల పురుషోత్తమ కవిగారి యొద్దను

వెలకుదొరకు పుస్తకములు.

రు 2-0-0 వేమనసూక్తి రత్నాకరము.

ఇన్ని వేమనపద్యాలు లోకములో మఱెక్కడను జిక్కవు. ఇందు 4085 పద్యాలున్నవి. అన్నియు సలక్షణముగా దిద్దుబాటు పొందియున్నవి. పైగా వేమన్నగారి చిత్రచరిత్రము తేటతెలుగున వ్రాయఁబడి అందు బొమ్మలపటాలుకూడఁ జేర్పఁబడి ఈ పుస్తకము మొదట కుట్టఁబడియున్నది. తప్పలుగా తప్పులుండిన 3 వేల పద్యాలపుస్తకమే మాత్రమే రు 2 వెలగదా. ఇంతటి అనుకూలగ్రంథము ఇంతచవకగా దొరకుట ఎంతో లాభముకాదా?

రు 2-0-0 పురుషోత్తమ కవీయము.

ఇదియొక క్రొత్తమాదిరి నిఘంటువు. ఇందు 3 అంతర్భాగములున్నవి.

(1) ఒక వికృతిపదమును దానిరూపాంతరము లన్నియునుండి అంతట దానిప్రకృతి రూపపదముండి పిమ్మట అర్థముండును. ఇది ప్రకృతిరూపప్రకాశిక.

(2) ఒక ప్రకృతిపదమును దాని రూపాంతరము లన్నియునుండి అంతట దానివికృతి రూపపదముండి పిమ్మట అర్థముండును. ఇది వికృతిరూపచంద్రిక.

(3) అట్లు ప్రకృతి వికృతి రూపములు లేకుండెడి తత్సమ దేశ్యపదములన్నియుఁ గ్రమముగానుండి వాని రూపాంతరములుండి అర్థముండును. ఇది అన్యరూప దీపిక.

ఇందు మొదటిభాగపు బనిమాత్రము వైకృతిదీపికయను పేరితో పూర్వము శబ్దరత్నాకర గ్రంథకర్తయగు బ. సీతారామాచార్యులవారు ప్రకటించిరిగాని అందువారు సుమారు 2 వేల పదములుమాత్రమే ఏరిరి. ఇపుడీయొక్క భాగమె సుమారు 5 వేలుపదాలేరఁబడినవి. మాతృభాషను అభివృద్ధిచేసి కొనఁగోరువారందఱియింటను తప్పకయీప్రతియొకటి యుండఁదగ్గది.

రు 1-8-0 అద్భుతోత్తర రామాయణము.

సీతారాముల పూర్వజన్మవృత్తములు, నారదుఁడు వారికిచ్చిన శాపవివరములు, రామాయణకథ, దశముఖ సంహారానంతరమున సహస్రముఖ రావణుఁడున్నట్టు రాముఁడు తెలిసికొని వానిపైదండెత్తి వాఁడుతప్ప మిగిలిన అందరినిసంహరించియు, రాముఁడువాని చేత నేటువడి మూర్ఛిల్లఁగా సీత ఆరావణుని జంపుట, రాముని బ్రహ్మ బ్రతికింపఁగా లేచి

సీతను స్తుతించుట. అనువింతకథగల 7 ఆశ్వాసముల ప్రబంధము. చతుర్విధకవితాచాతుర్యముకలది. గర్భకవిత్వమున లోకములో సాటియేలేనిది. బహుపండితులు దీనినాదరించినది దీనిమొదట ముద్రింపఁబడియున్నది. దీని 3 వాశ్వాసము B. A. కు టెక్స్టుగానుండెను.

రు 1 - 0 - 0 గురుభక్తి ప్రభావము.

దీపకుఁడను చిన్నవాఁడు మాతాపితృ గురుభక్తిచేతనే తరించిసిద్ధుఁడయినకథ. మనుష్యున కవసరమైన ధర్మములన్నియుఁ జక్కఁగాఁగలవు. విశ్వేశ్వర బిందుమాధవులతో దీపకుఁడు ముచ్చటించినదెంతయో ముచ్చటగానుండును. 6 ఆశ్వాసముల నిర్వచనప్రబంధము. కవితా చతురిమముంగలదు. కడుసులభశైలి. బాలురకును అర్థమగును.

రు 0 - 12 - 0 కృష్ణానదీ మాహాత్మ్యము.

నాల్గాశ్వాసముల నిర్వచనప్రబంధము పూర్వార్థమున కృష్ణయేర్పాటును దత్తీరస్థక్షేత్రమహిమాదులుండును గాని ఉత్తరార్థమునఁదత్సంబంధములైనవే 4 కథలువిపులముగాను ముద్దుగాను వ్రాయఁబడినందున ఖులాసాగాఁ జదివికోఁదగిన గ్రంథమయినది. గర్భకవిత్వమునం దద్భుతోత్తరరామాయణమునకు సాటిరాఁదగినది. కృష్ణ సర్వోత్కృష్టయగుఁగావనదిపావనమైనది.

రు 0 - 12 - 0 కురంగేశ్వర చరిత్రము.

మాయలేడియైన మారీచుని శ్రీరాముడు సంహరించి తద్దోషపరిహారమునకై కురంగేశ్వర ప్రతిష్ఠచేసెను. అట్టికోరంగి క్షేత్రమున జరిగిన యొకచక్కనికథయుంగలది. కవిత్వము చాలముద్దుగానుండును.

రు 0 - 12 - 0 చంద్రహాస నాటకము.

దిక్కులేక నిరుపేదయై యుండియు దండివాఁడొకఁడు తన్నుఁ జంపింపఁగాచి యున్నను ఆశారినిబడక దైవయోగమున వర్ధిల్లి చక్రవర్తియేయైన చంద్రహాసునికథ చాల మంచిదని భాషాంతరీకరణముకూడ నైనది. బహు నీతిబోధకము అమూలాగ్రముగఁగథ యంతయుంగద్దు పదియంకములున్నను నాటకము చిన్నది. ఇంకొంతచిన్నదిగనైనఁ జేసికోవీలునున్నది. పద్యములు చాల సులభముగా నుండును.

రు 0 - 12 - 0 ద్రౌపదీ వస్త్రాపహరణము.

ఇది ప్రసిద్ధమయిన భారతకథానాటకము. పద్యములెకాక కీర్తనలు సహాకలవు. చాల మనోహరముగనుండును రసవంతము.

రు 0 - 12 - 0 హిందూస్థానీ రామదాసచరిత్రము. (అపూర్వము)

(కడువింతగనుండు హిందూస్థానీ నాటకము) తెలుగులిపితోనుండి భాషరాని

వారును ధారాళముగాఁ జదువఁదగినట్టిగుర్తులు గలిగియున్నది. సంస్కృతపదములెచ్చుగనుండుటచేఁజక్కఁగా నర్థమగును. భాష నేర్చుకోఁగోరువారికి సులభముగ నలవడును. వృత్తములు పైదులుటపాలును మనోరంజకములు. వచనమయినను తమాషానియమములుండబట్టి యుల్లాసప్రదమగును. పూర్వమిది నాటకులు ప్రదర్శించినపుడు వందలకొలఁదిగ ధనమువచ్చెడిది. దీనిరసము అనుభవించినకొలఁదిని అభిరుచినిగలిగించుచుండును.

రు 0 - 8 - 0 ధార్మికోల్లాసిని.

60 వేల రూ. ఆస్తిని బహువిధధర్మములకు వినియోగపఱుపఁజెప్పిన తమ్మన పిచ్చయ్య అను ధార్మికుని మరణశాసనమును పద్యకావ్యముగ అతనిసచ్చరిత్రమునుగలది. చరిత్రలో దేశగ్రామపుర వర్ణనలు కడురమ్యములు. సమయోచిత ధర్మబోధచాలకొనియాడఁదగినది. తేలికశైలికలది. రెండుజాతకముల ఫలాలు తజ్జ్ఞులకు బహురుచ్యములు.

రు 0 - 8 - 0 అష్టావక్రగీతలు.

అష్టావక్రమహాముని జనకులవారి కుపదేశించిన కథాక్రమము ముందుండి పిమ్మట శ్లోకము గీతపద్యమువంతున గీతలతర్జుమాయునుండును.

రు 0 - 8 - 0 యాదవాద్రీశోపాఖ్యానము.

శ్రీరామానుజులవారు డిల్లీమీఁదికి దండెత్తిపోయి మేలుకోట నాథునిదొడ్తేగా అపుడు బీబీనాంచారమ్మ పెండ్లియైనకథ. తేలికశైలి.

రు 0 - 8 - 0 ప్రసంగవచన హరిశ్చంద్ర నాటకము.

పాత్రోచితజాతీయములుకలది. బహురసవంతము, సుప్రసిద్ధము, ముద్దుగానుండునగున మరల ముద్రింపఁబడియున్నది.

రు 0 - 6 - 0 స్త్రీలమిూటెంగు నాటి హరికథ.

ఇది చాలలోకప్రసిద్ధిని బడసినది. తరుణానంద మొసఁగుటేకాక చిరానుకూల్యమును గల్గించును. స్త్రీస్వేచ్ఛతగదను నీతింజెప్పును.

రు 0 - 6 - 0 సోమేశ్వరీయము.

భక్తియు నీతియుం గలిగి వివిధ వృత్తములు చిత్రకవిత్వముం గలట్టి యొక చాటుబంధము.

రు 0 - 6 - 0 మాహేంద్రపురాణము.

మాహివాయనములనోముకథ 2 అశ్వాసముల ప్రబంధము చక్కనిశైలి.

రు 0 - 6 - 0 అద్భుతోత్తర రామాయణ తృతీయాశ్వాసము.

ఇది 1911 సం B. A. పరీక్షకు టెక్స్టుగ నిడఁదియబడెను. ప్రత్యేకోపాఖ్యానము

రు 0 - 6 - 0 వేమనయోగి చరిత్రము.

నడుమనడుమ కథాసందర్భపు పటములు వేయుచు తేటతెలుగున వ్రాయఁబడియున్న వచనకావ్యము. వింతకథ తేలికగనున్నది.

రు 0 - 5 - 0 700 యుక్తిలెక్కలుగల 'అంకజ్యోత్స్న' (బహుప్రసిద్ధమైనది.)

రు 0 - 5 - 0 ప్రైమరీపరీక్ష లెక్కలపుస్తకము (48 ఎగ్జామినేషన్ పేపర్సున్నవి)

రు 0 - 3 - 0 అజ్ఞానధ్వంసిని (మాతాపిత్రాది వర్ణనదేవప్రార్థనమును గలపద్యకావ్యము. ఇదిబాలురు నిత్య పారాయణము చేయుదురేని వారియజ్ఞానము నుధ్వంసమే చేయును.)

రు 0 - 3 - 0 చెన్నపురిరాజధాని భూగోళము (జిల్లాలమార్పునకు దర్శిలాది.)

రు 0 - 2 - 0 సౌఖ్యవిషయగుచ్ఛము (మున్ను ప్రసిద్ధిఁజెందిన సంగ్రహపు హైజీను.)

రు 0 - 2 - 0 చిన్నతరగతుల లెక్కల పుస్తకము.

రు 0 - 2 - 0 అక్షరాభ్యాసము (అక్షరములు గుణితములు అనాయాసముగాను వేగముగాను రావీలయినది.)

రు 0 - 2 - 0 ముక్తికాంతామణీ శతకము (గ్రంథకర్త దీనిని మాతృస్తవము జగన్మాతృస్తవమునుగాఁజెప్పియున్నాఁడు. కొన్నిపద్యములు ద్వ్యర్థులు భక్తియు నీతియుంగలది లోకోక్తులుచాలఁగల 108 మత్తేభశార్దూలవిక్రీడిత వృత్తములును 20 సంస్కృతప్రార్థనా శ్లోకములుగలవు.

రు 0 - 2 - 0 సర్వమతభక్తానుకూల కీర్తనావళి (బ్రహ్మసమాజము వారికిని మిగుల నుపయుక్తము) (ఎంతో చక్కని వింతమట్టుకలది.)

రు 0 - 1 - 0 కీర్తనలు, హారతులు, పాటలు (తటాలున పాడుకోఁగల పాఠాంతరములు గలది.

రు 0 - 1 - 0 మనోహర సోమేశ్వరశతకము (108 పసందైన సీసపద్యములుగలది.

రు 0 - 1 - 0 పూర్వకర్మ శతకము (రామాయణ భారతాది గ్రంథాంశములుగలది. 108 చంపకోత్పలమాలలు.)

రు 0 - 1 - 0 జార్జిప్రభు పట్టాభిషేకము (వివిధవృత్తవిలసితము.)

ఇందేయొకటికాని యే కొన్నిటినైనం జేర్చికాని విడిగనొకమాఱు కొనువారికి కమీషన్ విడివిగనీయఁబడును. అదిరకములను బట్టి భేదపడియుండుంగాన వ్రాసి తెలిసికొనఁగును.

END OF TITLE